Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4 సంచిక : 173
పేజీలు - 8 వెల - రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శుక్రవారం 16, ఫిబ్రవరి-2024

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## లోక్‌సభలో ముగిసిన సోనియా శకం



2లో..

# విద్యావ్యవస్థకు కొత్త రూపురేఖలు తీసుకొస్తాం

- త్వరలోనే గ్రూప్-1 పరీక్ష
- యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ
- పదేళ్లు నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత

హైదరాబాద్,ఫిబ్రవరి14 : త్వరలోనే గ్రూప్-1 పరీక్షను నిర్వహించబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వహించిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీలో కూడా నియామకాలు చేపట్టాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంటే.. మామా అల్లుళ్లు (కేసీఆర్, హరీశ్‌రావు) మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని చెప్పుకొచ్చారు. నువ్వు రాజీనామా చెయ్ తాను చేసి చూపిస్తానంటూ హరీశ్‌రావు అంటున్నారన్నారు. హరీష్ రావును చూస్తుంటే మరో ఔరంగజేబులా కనిపిస్తున్నారని.. అధికారం కోసం సొంత వాళ్లపైనే కర్కశంగా ప్రవర్తించిన చరిత్ర ఔరంగజేబుదని గుర్తుచేశారు. పదేళ్లు మంత్రిగా ఉండి హరీశ్‌రావు ఏం చేశారు? అని సీఎం నిలదీశారు. మేడిగడ్డపై చర్చకు అసెంబ్లీకి రమ్మంటే రాకుండా బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం ద్రోహం చేశారో ఇప్పటికైనా కేసీఆర్ తెలుసుకోవాలని సూచించారు. 3,650 రోజులు అధికారంలో ఉండి ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 70 రోజుల్లో 25 వేల ఉద్యోగాల నియామకాలు చేపట్టామని.. ఇది మీ కళ్లకు కనిపించడం లేదా? అని రేవంత్‌రెడ్డి అడిగారు. బీఆర్ఎస్ పాలనలో తండాలు, మారుమూల ప్రాంతాల్లో ఉన్న 6,450 సింగిల్ టీచర్ పాఠశాలలు మూసేశారని తెలిపారు. పేదలకు విద్యను దూరం చేయాలనే కుట్రతోనే గత ప్రభుత్వం పాఠశాలలు మూసేసిందని ఆరోపించారు. త్వరలో మెగా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టి పేదలకు విద్య అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గురుకుల పాఠశాలలన్నీ ఒకే గొడుకు కిందకు తీసుకొస్తామని ప్రకటించారు. 20 ఎకరాల్లో

మిగతా 3లో..



## ఇది ప్రజాప్రభుత్వం



- ప్రజలకు సేవచేయడమే మా లక్ష్యం
- తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయి
- అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఫిబ్రవరి14 : తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రజలకు సేవచేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సామాజిక సమానత్వంలో భాగంగా బడ్జెట్‌లో కేటాయింపు చేశామని ఆయన తెలిపారు. గతంలో ఏటా బడ్జెట్‌ను 20 శాతం పెంచుకుంటూ పోయారన్నారు.గత ప్రభుత్వం రాజస్థాన్‌లో బడ్జెట్ కంటే అధికంగా ఖర్చు పెట్టారని ఆయన తెలిపారు. రాజస్థాన్‌లో రూ.2.5 లక్షల కోట్లు బడ్జెట్ పెడితే గత ప్రభుత్వం రూ.2.9 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గతంలో మాదిరిగా 20 శాతం అధికంగా బడ్జెట్ పెడితే ప్రమాదంగా మారుతుం దన్నారు. రాష్ట్రంపై ప్రస్తుతం మొత్తం రూ. 7.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు పూర్తి చేస్తామని భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా 16 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా

మిగతా 3లో..

## వెనక్కి తగ్గని రైతులు..



- సరిహద్దుల్లో భారీగా మోహరించిన బలగాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 : పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ ఛలో ఢిల్లీ పేరుతో ఆందోళన చేపట్టిన రైతులు వెనక్కి తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రంలో మూడో విడత రైతులతో చర్చలు జరుపనుంది. చండీగఢ్‌లో సాయంత్రం ఐదు గంటలకు రైతు సంఘాల నేతలతో కేంద్రమంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద రాయ్ చర్చలు జరుపనున్నారు. మరోవైపు.. కొందరు రైతులు పంజాబ్‌లో రైల్ రోకో చేపట్టారు. పట్టాలపై కూర్చుని రైళ్లను దిగ్బంధించారు. దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా రైతులు మూడు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్, హర్యానా సరిహద్దులోని శంభు వద్ద వేల మంది మోహరించారు.

మిగతా 3లో..

## మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

- అన్ని విధాల ఏర్పాట్లు చేసిన అధికారులు
- ప్లాస్టిక్ రహితంగా జాతర నిర్వహించాలి
- మంత్రి దనసరి అనసూయ సీతక్క వెల్లడి
- వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క
- పాల్గొన్న మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ
- మేడారం ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణస్వీకారం



మేడారం,ఫిబ్రవరి14 : మేడారం లో నూతనంగా ఏర్పాటైన మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అన సూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మేడారం జాతర కు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని గత నెలరోజులుగా భక్తులు లక్షలాదిగా తల్లులను దర్శించుకోవడానికి వస్తున్నారని జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మా అధికారులు అన్ని విధాలుగా సిద్దంగా ఉన్నారని నూతన కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు అందరినీ సమన్వయము చేసుకొని జాతర విజయవంతం చేయాలి అని చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అర్రెం లచ్చు పటేల్ తో పాటు డైరెక్టర్లకు రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు తో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు గురువారం మేడారంలోని హరిత హొటల్ సమావేశం మందిరంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యం లో పారిశుధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క, పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్

మిగతా 3లో..

## భారీగా డీఎస్పీల బదిలీలు

హైదరాబాద్,ఫిబ్రవరి14 : తెలంగాణలో ఉద్యోగుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా పోలీసుశాఖలో భారీగా బదిలీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 95 మంది డీఎస్పీలను బుధవారం నాడు బదిలీ చేయగా.. తాజాగా మరో 26 మంది డీఎస్పీలను బదిలీ చేసింది. ఈ మేరకు గురవారం నాడు హెూంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## ముగిసిన రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గడువు

2లో..


## చాపకింద నీరులాగా విస్తరిస్తున్న డ్రగ్స్

2లో..

## ప్రజానాడి




## రేణుకా చౌదరి, అనిల్ యాదవ్‌లకు బీఫామ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి



2లో..

## కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి వెళ్ళడం లేదు?

- ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అంటారా..?
- సీపీఐ పార్టీ జాతీయ

2లో..

## బాధితులకు అండగా నిలిచేవే భరోసా కేంద్రాలు

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



వివరాలు 2లో..

## ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం

- విరాళాలు ఇవ్వటం క్విడ్ ప్రోకోతో సమానం
- విరాళాల వివరాలను, దాతల పేర్లను వెల్లడించాల్సిందే
- దాతల పేర్లు రహస్యంగా ఉంచటం తగదు
- ఎలక్షన్ బాండ్ల పేరుతో దొంగాటకు సుప్రీం చెక్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 : రాజకీయ పార్టీలకు ఎలక్షన్ బాండ్ల పేరుతో విరాళాలు ఇవ్వటం క్విడ్ ప్రోకో కిందకే వస్తుందని సుప్రీం కోర్టు కాసేపటి క్రితం సంచలన తీర్పునిచ్చింది. సదరు విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు రహస్యంగా ఉంచటం తగదని, 2019 నుంచి వచ్చిన ఆ విరాళాల వివరాలను, దాతల పేర్లను వెల్లడించాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఎలక్షన్ బాండ్లమీద దేశవ్యాప్తంగా మారోసారి చర్చ జరుగుతుతోంది. ఇంతకీ ఈ బాండ్లు ఏమిటి? వీటి నేపథ్యమేమిటో ఓసారి అవలోకిద్దాం. ఎన్నికల సంస్కరణల్లో భాగంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల బాండ్లను తీసుకొచ్చింది. 2017 ఆర్థిక బిల్లు ద్వారా ఎలక్టోరల్ బాండ్లను ప్రవేశపెట్టారు. 2018లో ఇవి అమల్లోకి వచ్చాయి. నల్లధనం, అవినీతిని అరికట్టేందుకు.. రాజకీయ పార్టీలకు విరాళాల విషయంలో పారదర్శకత తీసుకొచ్చేందుకు వీటిని తీసుకొచ్చామని అప్పట్లో చెప్పింది.బ్యాంక్ ద్వారా జారీ అయ్యే ఈ వడ్డీరహిత ఎన్నికల బాండ్లను డోనర్(దాత) కొనుగోలు చేస్తారు. చెక్కు లేదా డిజిటల్ పేమెంట్ ద్వారా ఇది జరుగుతుంది. విరాళాలిచ్చేవారి రక్షణ కోసమే ఇది. ఈ గోప్యత పాటించకుంటే.. ప్రధానంగా డోనర్లు వాణిజ్యవేత్తలైన పక్షంలో రాజకీయ వివాదాలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. ఆ బాండ్లను తనకు నచ్చిన పార్టీకి డోనర్ విరాళంగా అందజేస్తారు. ఎన్నికల సంఘంలో నమోదైన రాజకీయ పార్టీలు ఆ బాండ్లను 15 రోజుల్లోగా నగదుగా మార్చుకుని తీరాలి.రాజకీయ పార్టీలకు గతంలో దొడ్డిదోవ పద్ధతుల్లో విరాళాలు అందేవి. ఇది అవినీతి, నల్లధనానికి దారి తీస్తుందనే వాదన మొదలైంది. ఇందుకు ప్రత్యామ్నాయంగా ఎన్నికల బాండ్లు వచ్చాయి. అయితే ఈ పథకంలో కొన్ని

మిగతా 3లో..

# లోక్‌సభలో ముగిసిన సోనియా శకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి15 : గత పాతికేళ్లుగా లోక్‌సభలో అత్యంత క్రియాశీలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఇప్పుడు రాజ్యసభను ఎంచుకున్నారు. రాజీవ్ మరణానంతరం ఎనిమిదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ సంక్షోభంలో ఉన్న సమయంలో ఆమె కాంగ్రెస్ పగ్గాలు చేపట్టారు.. పార్టీని రెండుసార్లు అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించారు.. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా యూపీఏ ఛైర్‌పర్సన్‌గా రాజకీయాల్లో సోనియా గాంధీ ఎంతో హుందాగా వ్యవహరించారు. దాదాపు 25 ఏళ్ల పాటు వరుసగా లోక్‌సభ సభ్యురాలిగా పనిచేసిన ఆమె.. త్వరలో రాజ్యసభలో అడుగు పెట్టనున్న వేళ ప్రస్తుతం రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానం గురించి సర్వత్రా చర్చ మొదలైంది. ఃరాజస్థాన్ నుంచి ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి కాంగ్రెస్‌కు దక్కనుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఈ స్థానానికి ఎన్నిక జరుగుతోంది. ఈ స్థానం నుంచి సోనియా గాంధీ రాజ్యసభకు వెళుతున్నారు. బుధవారం నామినేషన్ వేశారు. నెహ్రూ కుటుంబంలో ఇందిరాగాంధీ తర్వాత రాజ్యసభకు వెళ్తున్న రెండో కుటుంబ సభ్యురాలిగా కూడా సోనియా గాంధీ నిలవబోతున్నారు. 15 రాష్ట్రాల్లోని 56 రాజ్యసభ సీట్లకు జరుగుతున్న ఈ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 27న జరగనుంది. మరోవైపు ఇప్పటివరకూ యూపీలోని రాయ్ బరేలీ సీటు నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచిన సోనియా ఈసారి రాజ్యసభను ఎంచుకోవడంతో ఆ స్థానంలో ఆమె కుమార్తె ప్రియాంక గాంధీ బరిలోకి దిగే అవకాశం ఉంది. సోనియా 1999లో తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేఠీ, కర్ణాటకలోని బళ్లారి లోక్‌సభ స్థానాల నుంచి ఏకకాలంలో పోటీ చేసి రెండింటా గెలుపొందారు. అమేఠీ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2004 ఎన్నికల్లో పార్టీ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీకి మారారు. అప్పటి నుంచి లోక్‌సభకు ఎన్నిక వుతూ వచ్చారు. అమేఠీలో రాహుల్ గాంధీ ఓటమి చవిచూసినా.. సోనియా మాత్రం తన



స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో యూపీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావడంలో సోనియా గాంధీ కీలక భూమిక పోషించారు. ఆ సమయంలో ప్రధాని పదవిని చేపట్టేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. విపక్షాలకు ఆయుధం (ఇటలీ పౌరురాలు) కాకూడదన్న ఉద్దేశంతో పార్టీ వ్యవహారాలకే పరిమితమయ్యారు. గాంధీ కుటుంబం నుంచి వారసులుగా రాహుల్ గాంధీ మాత్రమే ప్రస్తుతం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు. 2019 ఎన్నికల్లో అమేఠీ నుంచి ఓటమి చవిచూసిన రాహుల్.. ప్రస్తుతం కేరళలోని వయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోవైపు పార్టీ పదవుల్లో కొనసాగుతున్నప్పటికీ. ప్రియాంక గాంధీ మాత్రం ఇప్పటివరకు ఎన్నికల బరిలో నిలవలేదు. ఆమె రాజకీయ రంగ ప్రవేశంపై ఎప్పటికప్పుడు ప్రచారం జరిగినా.. అవేవీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు సోనియా గాంధీ రాజ్యసభకు వెళుతున్న వేళ.. ప్రియాంక గాంధీ పొలిటికల్ ఎంట్రీపై ఊహాగానాలు జోరందుకున్నాయి. రాయ్‌బరేలీ నుంచి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వెలువడుతు న్నాయి. మరోవైపు వయోభారం, అనారోగ్య కారణాల రీత్యా సోనియాగాంధీ లోక్‌సభ సీటును వదులుకుంటున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక పోటీ విషయంలో కాంగ్రెస్ పార్టీ త్వరలో నిర్ణయం ప్రకటించనుంది.

# మారుతున్న సిటీ బస్సుల సీటింగ్



హైదరాబాద్,ఫిబ్రవరి15 : మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒకప్పుడు రోజుకు 11లక్షల మంది ప్రయాణిస్తే.. ఇప్పుడు 18-20 లక్షల వరకూపెరిగారు. ఉదయం, సాయంత్రం కార్యాలయాలు, కళాశాలల సమయంలో సిటీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. సోమ, బుధవారం మరింత రద్దీగా మారిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లుంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉండడం లేదని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ భావించింది. కొన్ని సీట్లు తొలగిస్తే మరింత మందికి చోటుదొరికే అవకాశం ఉంటుంది. బస్సు మధ్యలో ఉన్న ఆరు సీట్లు తొలగించి.. అదేస్థానంలో ఇరువైపులా మెట్రో రైలు మాదిరి సీటింగ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తే మధ్యలో ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని ఆర్టీసీ యోచించింది. ప్రయోగాత్మకంగా కొన్ని మార్గాల్లోని బస్సుల సీటింగ్ మార్చింది. ఇక్కట్లు తగ్గించేందుకు.. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లున్నాయి. 63మంది ప్రయాణిస్తే 100శాతం ఆక్యుపెన్సీగా ఆర్టీసీ భావిస్తోం ది. మహాలక్ష్మి అమలైనప్పటి నుంచి మహిళా ప్రయాణికులు రెండింతలయ్యారు. ఈ పరిస్థి తుల్లో బస్సు ఎక్కడం, దిగడం గగనంగా మారుతోంది. కండక్టర్ టికెట్లు జారీ చేయడమూ ఇబ్బందిగా మారింది. ఏ ఒక్కరికి జీరో టిక్కెట్ జారీ చేయకపోయినా.. వారిపై చర్యలుంటు న్నాయి. ఈ సమస్యలకు పరిష్కారం సీటింగ్ వ్యవస్థను మార్చడమే అని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

# గిన్నిస్‌లో యాదాద్రి జిల్లా వాసి ఘనత



యాదాద్రి, ఫిబ్రవరి 15 : పట్టుదలతో అనేక సాహస విన్యాసాలు చేస్తున్న గ్రామీణ వాసి ఏకంగా నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సొంతం చేసుకొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన పనికెర క్రాంతి(36) ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు ఇటలీలోని మిలాన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రికార్డు సృష్టించారు. 8న న్యాయనిర్ణేతలు నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో విజయం సాధించినట్లు ప్రకటించి, ధ్రువపత్రాలను అందజేశారు. తిరుగుతున్న 35 టేబుల్ ఫ్యాన్లను 60 సెకన్లలో నాలుకతో ఆపడం గత రికార్డు కాగా క్రాంతి 57 ఫ్యాన్లు ఆపారు. గొంతులో కత్తులు దింపుకొని 1,696 కిలోల బరువును 5 మీటర్ల దూ రం లాగడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు కాగా క్రాంతి 1,944 కిలోల బరువును లాగి దానిని అధిగమించారు. 360 డిగ్రీల సెల్సియస్ వేడిలో మరుగుతున్న నూనెలో 12 చికెన్ ముక్కలను చేతితో బయటకు తీయడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు. క్రాంతి అలా 17 చికెన్ ముక్కలను బయటకు తీశారు. ముక్కులో నాలుగు అంగుళాల మేకులు దించుకునే అంశంలో ఇప్పటిదాకా ఎలాంటి రికార్డూ లేదు. క్రాంతి 60 సెకన్లలో తన ముక్కు లోపలికి నాలుగు అంగుళాల 22 ఇనుప మేకులను రక్తపు చుక్క రాకుండా సుత్తితో కొట్టి లోపలికి దించుకొని రికార్డు సృష్టించారు. 'గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాలన్న తపన నాకు ఎప్పటి నుంచో ఉంది.' అని క్రాంతి తెలిపారు.

# హత్య చేసి యూట్యూబ్‌లో చూసి తప్పించుకునే ప్లాన్ ?



వరంగల్, ఫిబ్రవరి 15 : రెండు నెలల కిందట కాజీపేట రహమత్‌నగర్‌లో జరిగిన వృద్ధురాలు కన్నె విజయ (68) హత్యోదంతాన్ని పోలీసులు ఛేదించినట్లు తెలిసింది. హత్య కేసు నిందితులను గుర్తించినట్లు సమాచారం. స్థానికంగా నివాసం ఉంటున్న మహిళనే కన్నె విజయను హత్య చేసి, ఆధారాలు లభించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. యూట్యూబ్‌లో చూ సి ఆధారాలు లభించకుండా చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. నిందితురాలి ఇంట్లో గుర్తించిన రక్తపు మరకల ఆధారంగా పోలీసులు కేసు ఛేదించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. గతేడాది డిసెంబరు 15న రహమత్‌నగర్‌కు చెందిన కన్నె విజయ హత్యకు గురైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో దర్యాప్తు సవాల్‌గా మారింది. కాజీపేట ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి విజయ కుటుంబ సభ్యులను, కాలనీవాసులను, వలస కూలీలను విచారించారు. సుమారు కాల్ డేటా ద్వారా 60 వేల ఫోన్ కాల్స్‌ను పరిశీలించినా ఒక్క ఆధారం లభించలేదు. చివరికి హతురాలి ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న ఓ మహిళ ఇంట్లో లభించిన రక్తపు మరకల ఆధారంగా విచారణ చేసి, ఆమెనే హత్య చేసినట్లు గుర్తించారని తెలిసింది. కన్నె విజయ కుటుంబ సభ్యురాలిపై సమీపంలో నివాసం ఉంటున్న మహిళ నిందలు వేయడంతో గొడవలు జరిగాయి. ఆమెతో పాటు మరో ఇద్దరితో విజయ ఘర్షణ పడ్డారు. మరుసటి రోజే విజయ హత్యకు గురయ్యారు. నిందలు వేసిన మహిళ తన ఇంట్లోనే విజయను తీవ్రంగా కొట్టి చంపి, ఆధారాలు లభించకుండా మృతదేహాన్ని నీళ్లతో కడిగి హతురాలి ఇంటి ముందు పడేసి కుటుంబ సభ్యులపై అనుమానం వచ్చేలా చేసినట్లు సమాచారం.

# రేణుకా చౌదరి, అనిల్ యాదవ్‌లకు బీఫామ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి14 :తెలంగాణ కాంగ్రెస్ నుంచి ఇద్దరు ప్రముఖులు రాజ్యాసభకు వెళుతున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి, సికింద్రాబాద్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఇవాళ B-ఫామ్ అందుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వీరిద్దరికీ లాంఛనంగా బీ-ఫామ్‌లు అందించారు. కాంగ్రెస్‌కు సరిపడా సంఖ్యాబలం ఉండటంతో, రేణుకాచౌదరి-అనిల్ కుమార్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారు అయినట్లే. పార్టీకి చాలాకాలంగా చేసిన సేవలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్‌గా ఉన్న గుర్తింపే రేణుకకు రాజ్యసభ అవకాశం రావడానికి కారణంగా తెలుస్తోంది. ఈసారి ఖమ్మం పార్లమెంట్‌కు పోటీ చేద్దామని రేణుకాచౌదరి అనుకున్నారు. అప్లికేషన్ కూడా పెట్టారు. జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న నేత, కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న రేణుక విషయంలో ఏం జరుగుతుంది అని అంతా ఆసక్తిగా చూస్తున్న వేళ.. ఆమెను పెద్దల సభకు పంపాలని పార్టీ నిర్ణయించింది. ఇక మరోనేత అనిల్ కుమార్ యాదవ్.. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు. ఎంతో కాలంగా అంజన్ కుటుంబానికి కాంగ్రెస్‌తో అనుబంధం ఉంది. యువనేతగా కాంగ్రెస్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు అనిల్. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అవకాశం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. యాదవ ఓటర్లను ఆకర్షించడమే టార్గెట్‌గా అనిల్‌కు రాజ్యసభ సీటు ఇచ్చింది కాంగ్రెస్ అధిష్టానం. ఇక రాజ్యసభకు రెండోస్సారి వెళుతున్నారు వద్దిరాజు రవిచంద్ర. పార్టీ అధినేత కేసీఆర్, రాజ్యసభ అభ్యర్థి అయిన వద్దిరాజుకు బీ-ఫామ్ అందించారు. బీ-ఫామ్ అందుకున్న వద్దిరాజు రవిచంద్రని- అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్, హరీష్‌రావు, కడియం శ్రీహరి తదితరులు అభినందించారు. వద్దిరాజు రవిచంద్ర ప్రముఖ వ్యాపారవేత్త. ఈ ఏడాది ఏప్రిల్ 9వ తేదీన రాజ్యసభ సభ్యుడిగా ఆయన పదవీ కాలం ముగియనుంది. వద్దిరాజు రవిచంద్రకు గాయత్రి రవిగా పిలుస్తారు. ఆయన తెలంగాణ గ్రానైట్ క్వారీ ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత. 2018లో కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టినా.. ఒండోసారి ఆయనకు ఎంపీగా కొనసాగే అవకాశం వచ్చింది.

# ముగిసిన రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గడువు

హైదరాబాద్,ఫిబ్రవరి14 : రాజ్యసభ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. .. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది.. అయితే, ఏపీలోని రాజ్యసభ ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి.. మూడు సీట్లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నుంచి ముగ్గురు నామినేషన్ల దాఖలు చేశారు.. రెండు సెట్ల నామినేషన్ల దాఖలు చేశారు వైసీపీ రాజ్యసభ అభ్యర్థులు వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, గొల్ల బాబూరావు.. అయితే, రాజ్యసభ రేసుకు దూరంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఈ సారి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని నేతలకు క్లారిటీ ఇచ్చారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. దీంతో, వైసీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.. ఏకగ్రీవం లాంఛనమే కాగా.. నామినేషన్ల పరిశీలన ,ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత వైసీపీ ముగ్గురు అభ్యర్థులు ఎన్నిక అయినట్టు ఈసీ అధికారికంగా ప్రకటించనుంది.కాగా.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్యంగా బరిలోకి దిగి.. తమ అభ్యర్థిని గెలిపించుకుంది తెలుగుదేశం పార్టీ.. దీంతో, రాజ్యసభ ఎన్నికల పోటీ విషయంలో టీడీపీ ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనే చర్చ జోరుగా సాగింది.. వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలతో పాటు.. సీట్లు దక్కని సిట్టింగులు, మరికొందరు ఎమ్మెల్యేలు వైసీపీపై అసంతృప్తితో ఉన్నారని.. ఇది క్యాష్ చేసుకోవడానికి టీడీపీ తన అభ్యర్థిని పోటీకి దింపుతుందనే ప్రచారం సాగింది. కానీ, బలం లేకపోవడంతో బరిలో దిగకూడదని నిర్ణయించుకుంది టీడీపీ.. పార్టీ సీనియర్ల సమావేశంలో స్వయంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడే ఈ విషయాన్ని ప్రకటించారు.. ఇక,



రేసు నుంచి టీడీపీ తప్పుకోవడంతో మూడు సీట్లు వైసీపీ ఖాతాలోకి వెళ్లడం ఖాయమైపోయింది. తెలంగాణలో కాంగ్రెస్ తరఫున రాజ్యసభ ఎన్నికల్లో రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ పేర్లను పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్ణయం తీసుకున్నట్లు జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన జారీ చేశారు. తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలం ప్రకారం రెండు రాజ్యసభ సీట్లు దక్కనున్నాయి. రాష్ట్రం నుంచి రాజ్యసభ సీటు ఆశిస్తోన్న నాయకులు చాలా మంది ఉన్నప్పటికీ.. అన్ని కోణాల్లో కసరత్తు చేసిన తరువాత ఈ ఇద్దరికి అవకాశం కల్పించినట్టు పీసీసీ చెబుతోంది. రానున్న లోక్‌సభ ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకుని వీరిని ఎంపిక చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఎన్నికల బాండ్లపై సుప్రీం తీర్పుపై కాంగ్రెస్ హర్షం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 : రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ఈసీ తీరుపై విమర్శించింది. ఈ విమర్శలకు రాహుల్ గాంధీ స్పందించారు. ఎన్నికల బాండ్లను మోదీ సర్కారు కమీషన్లకు మాధ్యమంగా మార్చేసిందని ఆయన అన్నారు. ఇది ఈ రోజు కోర్టులో రుజువైందన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ట్విటర్‌లో స్పందిస్తూ.. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ఎన్నికల బాండ్ల పథకం.. రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాకుండ, పార్లమెంట్ ఆమో దించిన రెండు చట్టాలను కూడా ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. నోట్ల కంటే ఓట్లకే ఎక్కువ శక్తి ఉంటుంది అనే వాస్తవాన్ని ఈ తీర్పు బలపర్చిందన్నారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందన్నారు.చందాలిచ్చే దాతలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తు.. మోదీ ప్రభుత్వం అన్నదాతలకు పదే పదే అన్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది నిజమైతే.. రాజకీయ పార్టీలతో సమావేశమయ్యే విషయంలో ఈసీ ఎందుకింత మొండితనంగా వ్యవహరిస్తుందని ఆయన ప్రశ్నించారు. వీవీప్యాట్ల సమస్యలపై రాజకీయ పార్టీలతో ఈసీ ఎందుకు సమావేశం కావడం లేదు అన్నారు. ఈ అంశాన్ని కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని విశ్వాసిస్తున్నట్లు తెలిపారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఎన్నికల బాండ్ల పథకం సమాచార హక్కు, ఆదాయపు పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని పేర్కొంది. దీంతో ఇది క్విడ్ ప్రోకోకు దారి తీసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఎన్నికల బాండ్ల జారీని ఎస్‌బీఐ నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారి చేసింది.

# చాపకింద నీరులాగా విస్తరిస్తున్న డ్రగ్స్



యువతలో పెరిగిన మాదకద్రవ్య వినియోగం

హైదరాబాద్,ఫిబ్రవరి14 : డ్రగ్స్.. ఈ మాట వింటే భయం పుడుతోంది. హైదరాబాద్ మహా నగరాన్ని పట్టి పీడిస్తున్న అంశాల్లో ఒకటి. పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినా.. చాప కింద నీరులాగా విస్తరిస్తూ.. విస్తుపోయేలా చేస్తోంది. యువతలో మాదకద్రవ్య వినియోగం పెరిగిపోవడమే కాదు. ఇప్పుడదీ మైనర్‌ల వద్దకు సైతం చేరి ఆందోళన కలిగిస్తోంది. విశ్వనగరం రోజు రోజుకు డ్రగ్ మాఫియా వింత పుంతలు తొక్కుతోంది. ఎవరికీ డౌట్ రాకుండా ఫుడ్ సప్లయ్ తరహాలో డ్రగ్ డోర్ డెలవరీ చేసే స్థాయికి ఎదిగింది. హైదరాబాద్ మహా నగరంలో 2023 జూన్ 01 నుంచి డిసెంబర్31 వరకు కేవలం గంజాయికి సంబంధించి 30 కేసుల్లో 84 మంది అరెస్ట్ అయ్యారు. అందులో భాగంగా దాదాపుగా 4కోట్ల 13 లక్షలు విలువచేసే 19,035 కిలోల నిషేధ గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి మొత్తంగా 182 మందిని అరెస్ట్ చేసినట్లు ఎన్‌సీఆర్‌బీ నివేదిక స్పష్టం చేస్తోంది. మరి వీటికి కారణం ఏంటి.? ఎందుకు అంటే మాత్రం పలు కారణాలు కనిపిస్తున్నాయి. పెంపకంలో లోపాలు, ఒత్తిడి వల్ల మైనర్లు కూడా సిగరెట్లు సహా మాదక ద్రవ్యాల వినియోగానికి పాల్పడుతున్నారని మానసిక నిపుణులు అంటున్నారు. మాదక ద్రవ్యాలు, ఈ-సిగరేట్ వినియోగానికి సంబంధించి 2021తో పోలిస్తే 900 కేసులు పెరిగి, 2022లో 2,498 కేసులు మైనర్లపై నమోదయ్యాయని అధికారులు చెబుతున్నారు. అది 2023లో 28 శాతం పెరిగినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దాంతో పాటుగా టీఎస్ న్యాబ్ నగరంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనార్థాల గురించి 28 అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. అందులో దాదాపుగా 8,100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 203 కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేశారు. మరోవైపు డ్రగ్స్ వినియోగదారుల్లో 536 మందిని రీ హాబిటేషన్ సెంటర్లకు పంపించినట్లుగా అధికారులు వెల్లడించారు. అయితే వీటి వాడకం వల్ల మెదడు చురుకుదనం తగ్గడం, శారీరకంగా క్షీణించిపోవడం, ప్రాణాంతకానికి సైతం దారితీస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గంజాయితో పాటు 2023 చివరి ఆరునెలల్లో హాష్ ఆయిల్ వినియోగం కూడా జరిగింది. 3 కేసులు నమోదైనట్లు తెలిపింది. వీటన్నింటికి ప్రత్యామ్నాయం అంటే తల్లిదండ్రులు నిత్యం పిల్లల కదలికలపై దృష్టి సారించడం, మాదకద్రవ్యాల వల్ల కలిగే పర్యవసానాలను పిల్లలకు అర్థమయ్యేలా వివరించాలని అధికారులు చెబుతున్నారు.

# ఆర్టీసీ బస్సుల్లో విపరీతంగా పెరిగిన రద్దీ

- మహాలక్ష్మి పథకంతో కిక్కిరిసిపోతున్న బస్సులు
- టీఎస్ ఆర్టీసీలో మెట్రో తరహా సీట్లకు కసరత్తు

హైదరాబాద్,ఫిబ్రవరి14 : తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంతో బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. తెలంగాణలో గతంలో రోజూ 11 లక్షల మంది బస్సుల్లో ప్రయాణించేవారు. ప్రస్తుతం ఈ సంఖ్య దాదాపు రెండింతలైంది. 18-20 లక్షల మంది రోజు తెలంగాణలోని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో రద్దీ చాలా ఎక్కువగా ఉంటోంది. ఆసమయంలో ఉద్యోగుల, విద్యార్థులు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. సోమ, బుధవారం మరింత రద్దీ ఉంటోందని గణాంకలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లుంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి అవకాశం ఉండటంలేదు.ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. బస్సుల్లోని కొన్ని సీట్లు తొలగించాలని భావిస్తోంది. దీంతో మరింత మంది ప్రయాణం చేసే అవకాశం ఉంటుందని యోచిస్తోంది. బస్సు




మధ్యలో ఉన్న ఆరు సీట్లు తొలగించి మెట్రో రైలు మాదిరి సీటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. అప్పుడు నిలబడి కూడా ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని యోచిస్తున్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా కొన్ని రూట్స్‌లో బస్సుల సీటింగ్ మార్చింది. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లున్నా యి. 63 మంది ప్రయా ణిస్తే 100 శాతం ఆక్యు పెన్సీ వచ్చేది. మహాలక్ష్మి అమలు తర్వాత మహిళా ప్రయాణికులు బాగా పెరిగారు. కండక్టర్ టికెట్లు జారీ చేయడం కూడా కష్టంగా ఉంది. ఈ సమస్యలకు పరిష్కారం సీటింగ్ వ్యవస్థను మార్చడమేనని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. ఆరు సీట్లు తొలగిస్తే.. బస్సుకు ఇరువైపులా మెట్రో మాదిరి 5 సీట్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఇలా 10 సీట్లు ఏర్పాటు చేస్తే గతంతో పోలిస్తే రెండు సీట్లు తగ్గుతాయన్నారు. రద్దీ ఎక్కువున్న మార్గాల్లో కొన్ని బస్సులకు సీటింగ్ వ్యవస్థ మార్చామని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు చెప్పారు.

## ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి

హైదరాబాద్,ఫిబ్రవరి14 : గొప్ప సంఘసంస్కర్త, గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు గురువారం తెలంగాణ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు మత్తు పానియాలు, హింసకు దూరంగా ఉండాలని సేవాలాల్ పిలుపునిచ్చారన్నారు.యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహరాజ్ అని అభివర్ణించారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాంటి మహనీయులు చూపిన మార్గంలో పయనించి దేశాభివృద్ధి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్, ఎంపీ మాలోతు కవిత, వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

హైదరాబాద్,ఫిబ్రవరి14 : వివాహంపై ఎన్నో ఆశలతో మెట్టింట అడుగుపెట్టిన ఆమెకు నిరాశ ఎదురైంది. అగ్నిసాక్షిగా జీవితాంతాం తోడుంటానని మనువాడిన వాడే ఆమె పాలిట యముడిగా మారాడు. అదనపు కట్నం కోసం తల్లిదండ్రులతో కలిసి వేధింపులకు పాల్పడ్డాడు. ఇన్నాళ్లు అత్తారింటి వేధింపులను పంటి బిగువున భరించిన ఆ సోదరి ఇక చావే శరణ్యమనుకొని బలవన్మరణానికి పాల్పడింది. వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గాజుల రామారం లో చోటు చేసుకుంది. అరుధంతి(28) అనే వివాహిత ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కట్నం కోసం భర్త, అత్తమామలే వేధించారని, తన మరణానికి వారే కారణమని సూసైడ్ నోట్ రాసి తనువు చాలించింది. అరుధంతి మృతితో గాజుల రామారంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## డ్రైవింగ్ చేస్తుండగా గుండెపోటు

### ప్రయాణికులను కాపాడి కన్నుమూసిన బస్ డ్రైవర్

### ఖమ్మం జిల్లాలో విషాద ఘటన

ఖమ్మం,ఫిబ్రవరి14 : ఖమ్మం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గుండెపోటుతో ఆర్టీసీ బస్ డ్రైవర్ కన్నుమూశాడు. వివరాల్లోకి వెళ్తే.. సత్తుపల్లి నుంచి ఖమ్మం బయల్దేరిన బస్సులో డ్రైవర్ శ్రీనివాస్‌కు ఛాతిలో నొప్పి వచ్చింది. అయితే ఆయన ఆలస్యం చేయకుండా సమయస్ఫూర్తితో ప్రయాణికులతో ఉన్న బస్సును వెంటనే పక్కకు ఆపాడు. ఆ పై దగ్గరలోని దవాఖానకు వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందాడు. గుండెపోటుతో ఆయన కన్నుమూసినట్లు వైద్యులు ధృవీకరించారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి బస్సును పక్కకు ఆపడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.

## రాజ్యసభకు వద్దిరాజు రవిచంద్ర నామినేషన్

హైదరాబాద్,ఫిబ్రవరి14 : రాజ్యసభ స్థానానికి జరిగే ఎన్నికల కోసం వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభకు మరోసారి వద్దిరాజు రవిచంద్ర పేరును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. నామినేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. వద్దిరాజు రవిచంద్ర ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆయన పదవీకాలం వచ్చే ఏప్రిల్‌లో ముగియనున్నది. మొదటి దఫాలో దాదాపు రెండేళ్లు సభ్యుడిగా కొనసాగారు. 2022లో అప్పటి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ ఆయనను రాజ్యసభకు నామినేట్ చేసింది. ప్రస్తుతం పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఇటీవల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. 27న రాజ్యసభ ఎన్నికలకు పోలింగ్ జరుగనున్నది. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ఆయనకు రాజ్యసభకు పంపాలని నిర్ణయించారు.

## మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష

### టీఎస్ పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,ఫిబ్రవరి14 : టీఎస్ పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదలైంది. 2024-25 విద్యాసంవత్సరానికి గానూ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు లేదా ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పాలిసెట్ రాతపరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభమైంది. దరఖాస్తులకు చివరి తేదీ ఏప్రిల్ 22. ఎస్సీ, ఎస్టీలు రూ. 250, ఇతరులు రూ. 500 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రూ. 100 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 24 లోపు, రూ. 300 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 26వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవచ్చు. మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహించిన 12 రోజులకు ఫలితాలను వెల్లడించనున్నారు.

## కొత్త రూపురేఖలు తీసుకొస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఒకే క్యాంపస్‌లో అన్ని రకాల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నామని.. ఈ మోడల్‌ను అన్ని నియోజకవర్గాల్లో ఆచరణలోకి తీసుకొస్తామని వెల్లడించారు. అన్ని నియోజకవర్గాల్లో దీనికి కావాల్సిన స్థలాలను సేకరించాలని అధికారులకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఇది ప్రజాప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

అభద్దాలతో బడ్జెట్ ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని ప్రజలు భావించారని భట్టివిక్రమార్క అన్నారు. కానీ గత పాలకులు హామీలు అమలు చేయకపోవడం వల్ల అలాగే ఉండిపోవాల్సి వచ్చిందన్నారు.

## వెనక్కి తగ్గని రైతులు..

(మొదటిపేజీ తరువాయి)

పంజాబ్‌లోని పలు ప్రాంతాల నుంచి అక్కడికి రైతులు భారీగా చేరుకుంటున్నారు. జాతీయ రహదారి అంతా ట్రాక్టర్లతో నిండిపోయింది. హర్యానాలోని జింద్ జిల్లా దాతా సింగ్‌వాలా ఖనౌరీ సరిహద్దు వద్ద కూడా రైతులు భారీగా మోహరించి ఉన్నారు. రెండు చోట్లా బారికేడ్లను, ముళ్ల కంచెలను ఏర్పాటు చేశారు. పంజాబ్, హర్యానా సరిహద్దులతో పాటు ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీగా బలగాలను మోహరించారు. డ్రోన్లతో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. రైతుల నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. హర్యానా నుంచి నగరంలోకి ప్రవేశించే మార్గంలో పెద్ద ఎత్తున సిమెంటు బారికేడ్లను ఏర్పాటు చేశారు. కొన్ని మార్గాల్లో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. 144 సెక్షన్ అమలుతోపాటు రోడ్లపై పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

## మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల తాకిడి రోజురోజుకి పెరుగుతుంది కాబట్టి అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు.భక్తులకు ముఖ్యంగా నిరంతరం త్రాగు నీరు అందించలని అన్నారు.జాతర లో జాతర ముగిసిన అనంతరం కూడా ముమ్మరంగా పారిశుధ్య పనులు కొనసాగించాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయతీరాజ్ కమిషనర్ మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వర్తించే అధికారులు చిత్త శుద్ధి తో సమన్వయంతో సేవలు అందించాలని జాతరలో ముఖ్యంగా గద్దెల ప్రాంగణంలో బెల్లం కొబ్బరికాయలు శుభ్రం చేయాలని అలాగే జంపన్న వాగు సమీపం లో భక్తుల తలనీలాలు కూడా శుభ్రం చేయాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది మిషనరీ యంత్రాల ద్వారా నిరంతరం విధులు నిర్వహించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి జాతర విధులుకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా 19 తేదీన సంబంధిత జోనల్ అధికారులకు రిపోర్ట్ చేయాలి అని అన్నారు.జాతర లో పారిశుధ్య పనులు చేయడం కోసం 10 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్స్ గా విభజించడం జరిగింది అని డి పి ఓ, డి ఎల్ పి ఓ ల ఆధ్వర్యం లో పారిశుధ్య పనులు జరుగుతాయని ఫీల్డ్ లో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ అధికారులకు కేటాయించిన జోన్ లలో విధులు నిర్వహించాలని ప్రతి జోన్ కు ఎం పి ఓ స్థాయి అధికారి నీ కేటాయించడం జరిగింది అని జాతర సమయంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరిష్ , డి పి ఓ లు , డి ఎల్ పి ఓ, వివిధ జిల్లాల జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి వెళ్ళడం లేదు?

- ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అంటారా..?
- సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ



హైదరాబాద్,ఫిబ్రవరి14 : ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అంటారా..? అని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ కేసీఆర్ పై ఫైర్ అయ్యారు. కేసీఆర్ అహంభావం, అవినీతి వల్లే.. ఉద్యమ పార్టీకి కూడా ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు. ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అనడమెంటి కేసీఆర్ అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా చేశావా.. చెపరాసి నౌకరీ చేశావా? అని ప్రశ్నించారు. అసెంబ్లీకి ఎన్నికైన శాసనసభ్యులు శాశ్వతంగా రామని బైకాట్ చేయడమెంటి అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ఎందుకు పోటీ చేశారు.. ఎందుకు అసెంబ్లీకి వెళ్ళడం లేదు? అని ప్రశ్నించారు. ప్రజా సంపాదనను పందికొక్కులా తింటూ అసెంబ్లీకి పోవడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అసెంబ్లీ నుంచి గెంటివేసిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. తెలంగాణ భాజపా బాగా తెలివైనది.. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై సిబిఐకీ అప్పగించాలని కోరుతుందన్నారు. సీబీఐకి కేసు అప్పగించి మ్యానేజ్ చెయ్యాలి అనుకుంటుందన్నారు. తెలంగాణ బిజెపి కేసీఆర్ ను కాపాడే ప్రయత్నం చేస్తుందన్నారు.వేల కోట్ల అవినీతికి కేసీఆర్ బాధ్యుడు..కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మొన్నటి దాకా భారాస వ్యక్తే ముఖ్యమంత్రిగా ఉన్నారు.. అవినీతి చేసింది బీఆర్ఎస్ నేతలే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చేస్తామని హరీష్ రావు అనడం సిగ్గు చేటని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కావాలని బీఆర్ఎస్ తపన పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు తలకాయ లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రెండు నెలలు కాకముందే ప్రభుత్వంపై విమర్శలు చేయడం బీఆర్ఎస్ పతనానికి పరాకాష్ట అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తున్నామని, ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి ఎలక్ట్రోలు బాండ్ల రూపంలో నల్ల డబ్బు చేరుతుందన్నారు. ఈ దేశంలో బీజేపీకి, కాంగ్రెస్ పార్టీ లేకే ఎలక్ట్రోడ్లో బాండ్ల రూపంలో ఎక్కువ మొత్తంలో చేరిందన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలను విస్మరించడంతో రైతులు ఆందోళన చేపట్టారన్నారు. దేవులను ఒక వైపు పూజిస్తూ..మరో వైపు రైతులను చితకబాదుతున్నారని మండిపడ్డారు. మోదీకి ఏ దేవుడైన రైతులను చితక బాదమని చెప్పారా? అని ప్రశ్నించారు.పురాతనమైన దేవాలయాలను, మసీదులను మోదీ తొవ్విస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ పునాదులను తవ్వే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు గోతులు తొవ్వడమే అవుతుందని అన్నారు. మోదీ ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూల దృక్పథంతో ఉంటే .. ఎందుకు ఇతర పార్టీల ప్రభుత్వాలను కూలదొస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి జగన్ బానిస కాబట్టి ఆ ప్రభుత్వం జోలికి పోలేదన్నారు. కోడికత్తి పేరుతో జగన్ నాటకాలు అడార ఆరోపించారు. భారత దేశం చరిత్రలో బెయిల్ పై సుధీర్ఘకాలంగా బయట ఉన్న వ్యక్తి జగన్ అన్నారు. 17ఏ కేసు పెండింగ్ లో ఉంది కాబట్టి చంద్రబాబు కేంద్రానికి దాసోహం అంటున్నారని తెలిపారు. టిడిపి,వైసిపి రెండు పార్టీలు కేంద్రంలో భాజపాకు మద్దతు ఇస్తున్నాయన్నారు. రాష్ట్రంలో మాత్రం కొట్లాడుకుంటూ పరోక్షంగా సహకరించుకుంటున్నాయని తెలిపారు. విభజన హామీలను ఒక్కటి కూడా కేంద్రం అమలు చేయలేదన్నారు. జగన్, చంద్రబాబు తమ తప్పులను కప్పిపుచ్చుకొనేందుకు తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని బిజెపి తాకట్టు పెట్టారని మండిపడ్డారు.

# తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తాం

- తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తాం
- సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు
- ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతున్న బంజారాలు
- బంజారాలను ఎస్టీల్లో ఇందిరా గాంధీ చేర్చారు
- సేవాలాల్ జయంతి ఉత్సవాలల్లో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి14 : హైదరాబాద్ లో సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆయనకు నివాళులు అర్పించారు. బంజారాలను ఎస్టీల్లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందువల్లే సివిల్ సర్వీసుసహా అనేక ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఆదివాసీలు తెలంగాణలో ఉద్యమంలో చురగ్గా పాల్గొన్నారు. సీతక్కకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించామని చెప్పారు. సంత్ సేవాలాల్ జయంతి రోజు ఆప్షనల్ హాలీడే ఇచ్చామన్నారు.సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాల్లో సింగిల్ టీచర్ పాఠశాలలను మూసివేసిందని విమర్శించారు. అన్ని తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అన్ని తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్. నాగరిక సమాజానికి దూరంగా అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు. బంజారాల ఆలోచన, జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చారాయన. సాంఘిక సమానత్వం కావాలని ఆకాంక్షించారు. బంజారాలు ఆర్థికంగా ఎదగాలని కోరుకున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని గడ్డమాంగలూరు గ్రామానికి చెందిన రామావత్ భీమా నాయక్, ధర్మిణి దంపతుల తొలిసంతానం సంత్ సేవాలాల్ మహరాజ్. ఆయన 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి బళ్లారిలోని గుత్తి రాంజీనాయక్ తండాలో జన్మించారు. సేవాలాల్ చిన్నతనం నుంచి భక్తి భవాలు కలిగి ఉన్నారు. గిరిజనులను ఏకం చేసేందుకు జాతి సన్మార్గంలో పయనించేలా ఆధ్యాత్మిక ప్రచారం నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ మహిమలను నవాబ్ ఉస్మాన్ పాషా నమ్మారట. అందుకే హైదరాబాద్ లో కొంత ప్రాంతాన్ని ఇచ్చారని అంటారు. అదే నేటి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ అని చెబుతుంటారు. అలా బోధనలు చేస్తూ సేవాలాల్ మహరాజ్ మహారాష్ట్రలోని రాయగాడ్ జిల్లాలో సమాధి అయ్యారు. సేవాలాల్ మహరాజ్ సమాధి రాయగాడ్ బంజారాల పుణ్యక్షేత్రంగా పేరుపొందింది. ఈ ప్రాంతాన్ని పౌరఘడ్, సేవాఘడ్‌గా పిలుస్తారు. ప్రతి తండాలో తప్పనిసరిగా సేవాలాల్ మహరాజ్ మందిరాన్ని నిర్మించుకున్నారు. ఆ మహనీయుడు చూపిన మార్గంలో గిరిజనులు పయనిస్తున్నారు.

## భూమి, నీటిని తల్లితో పోలుస్తాం..

- తెలంగాణ చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నయ్..?
- ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారు
- మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

హైదరాబాద్,ఫిబ్రవరి14 : తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. శాసన మండలిలో గురువారం తెలంగాణ అధికార చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై గురువారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ కాకతీయ తోరణంలో ఏం రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూమి, నీటిని తల్లితో పోలుస్తాం.. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే ఓ సామాజికవర్గ దొరసాని గుర్తుకు వస్తుందని ప్రభుత్వ పెద్దలు చెప్పడం సమంజసం కాదన్నారు. మంత్రి శ్రీధర్ సమాధానమిస్తూ కాకతీయ తోరణం, తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని మార్పులు చేర్పులు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రజల సెంటిమెంట్‌ను గౌరవిస్తామన్నారు. కాకతీయులు, మొగల్ సామ్రాజ్యంలో మంచి, చెడు రెండు జరిగాయని.. చెడు మరోసారి జరుగకుండా చూస్తామన్నారు. ప్రభుత్వమే విగ్రహం తయారు చేయదని.. అన్ని వర్గాల అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సింగిల్‌గా నిర్ణయం తీసుకోమన్నారు. విగ్రహం, చిహ్నం తయారీలో బీఆర్ఎస్ నేతల సలహాలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. కాకతీయ రాజులు తెలంగాణ సమాజానికి ఎంతో మంచి పనులు చేశారు. నిజాం రాజులు హైదరాబాద్ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని దేశపతి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ దేశం కోసం చేసిన సేవలపై గౌరవం ఉందని దేశపతి అన్నారు. జాతీయ నాయకుల పేర్లు అనేక వాటికీ పెట్టుకున్నామని.. ఇప్పటికే ఎయిర్ పోర్ట్‌కి పెట్టుకున్నామని.. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాల్సిన చోట రాజీవ్ విగ్రహం పెట్టడం సరికాదన్నారు. మాకు రాజీవ్ గాంధీ పట్ల మాకు గౌరవం ఉంది. దేశం కోసం అయినా చేసిన సేవలు పట్ల సదాభిప్రాయం ఉందని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు.

# మోడీ చొరవతోనే కొమురవెల్లికి రైల్వేస్టేషన్

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- కొమురవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ కు శంకుస్థాపన



సిద్దిపేట,ఫిబ్రవరి14 : కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం మల్లన్న పాదాల చెంత రైల్వే స్టేషన్ నిర్మించాలని ప్రధాని మోడీ ఆదేశించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితెలిపారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ ఏర్పాటుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. రైల్వే స్టేషన్ నిర్మాణానికి సహకరించిన రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కి ధన్యవాదాలు తెలిపారు. "కొమురవెల్లి కొండ ప్రాంతం కాబట్టి చుట్టు ప్రక్కల ఏటవాలుగా ఉండటం వల్ల స్టేషన్ నిర్మాణానికి అనుకూలంగా లేదని గతంలో నివేదిక ఇచ్చారు. ప్రధానమంత్రిని చాలాసార్లు కలిసి కొమురవెల్లి మల్లన్న స్వామి విశిష్టత వివరించాను. వెంటనే మోడీ.. రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌కి రైల్వే స్టేషన్ నిర్మాణం కోసం ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం మోడీ కృషితో ఈరోజు రైల్వేస్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసుకున్నాం." అని కిషన్‌రెడ్డి తెలిపారు. "గత యూపీఏ పాలనలో తెలంగాణ రైల్వేల విషయంలో చాలా వివక్ష చూపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధి కోసం అనేక లైన్ల నిర్మాణాలు చేపట్టారు. సుమారు 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నాం. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్, రూ.450 కోట్లతో కాచిగూడ రైల్వే స్టేషన్, కొత్తగా చర్లపల్లి రైల్వే టర్మినల్ నిర్మాణం చేసుకుంటున్నాం. గత యూపీఏ పాలనలో తెలంగాణ రైల్వే బడ్జెట్ రూ.251 కోట్లు నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు రూ.6వేల కోట్లకు పెంచారు. గత తొమ్మిదేళ్లలో రూ. 30 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రైల్వే కోసం ఖర్చు పెట్టారు." అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. "మొట్టమెదటిసారిగా మెదక్ రైల్వే స్టేషన్‌ను నేనే ప్రారంభించాను. సిద్దిపేట రైల్వేలైన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రైల్వే లైన్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రూ.26 వేల కోట్లతో నిర్మిస్తున్న రీజనల్ రింగ్ రోడ్‌ని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అంకితం చేయబోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ల్యాండ్ కోసం రూపాయి ఖర్చు పెట్టకుండా నిర్లక్ష్యం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తే తొందరలోనే రీజినల్ రింగ్ రోడ్ పూర్తవుతుంది. రింగ్ రోడ్ పూర్తయిన తర్వాత 8, 9 జిల్లాలను కలిపే రింగ్ రైల్వే లైన్‌ను కూడా ఏర్పాటు చేస్తాం." అని వెల్లడించారు. "సిద్దిపేట-మనోహరబాద్ రైల్వే లైన్ ద్వారా రైతుల ఉత్పత్తులను సరఫరా చేస్తాం. కొమురవెల్లి రైల్వే స్టేషన్ నుంచి దేవాలయం వరకు పక్కా రోడ్డు నిర్మాణం చేయబోతున్నాం. టికెట్ బుకింగ్ కౌంటర్, వెయిటింగ్ హాల్ నిర్మిస్తాం. ఫ్రీ వైఫై కూడా అందిస్తాం. మల్లిఖార్జున స్వామి పాదాల చెంత అత్యంత ఆధునికంగా రైల్వే స్టేషన్ నిర్మించుకుంటున్నాం." అని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పూజలు చేశారు.

# వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

- కనీస మద్దతు ధర కల్పించాలి: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,ఫిబ్రవరి14 : వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్దతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. గురువారం కౌన్సిల్‌లో ఈ అంశాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఆ పంటకు క్వింటాలుకు రూ.6377 కనీస మద్దతు ధర ఉండగా..వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ.5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతులను వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వేరుశనగ పంటకే కాకుండా అన్ని పంటలకు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర ఉంటే రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, కాబట్టి కనీస మద్దతు ధర కల్పిస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

మరోవైపు చివాలయం ప్రాంగణం లో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ అంశాన్ని సభలో లేవనెత్తడానికి శాసనమండలి చైర్మన్ అనుమతి కోరారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదన్నారు. దేశానికి చేసిన సేవల రీత్యా రాజీవ్ గాంధీ పట్ల మాకు అపారమైన గౌరవం ఉంది. కానీ, తెలంగాణ తల్లి తెలంగాణకు అత్యంత ముఖ్యం. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రభుత్వం గౌరవించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## బాధితులకు అండగా నిలిచేవే భరోసా కేంద్రాలు

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మెదక్,ఫిబ్రవరి14 : మహిళలు, చిన్నారులు ఎలాంటి వేదనకు గురికాకుండా ప్రభుత్వ యంత్రాంగం మేమున్నామని తెలిపేది భరోసా కేంద్రమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ.2 కోట్లతో మెదక్ లో నిర్మించిన భరోసా కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో కలిసి ప్రారంభించారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. భరోసా కేంద్రం ముఖ్య ఉద్దేశం మహిళలు, పిల్లలపై ఎలాంటి లైంగిక దాడికి గురైనా తక్షణమే వారిని ఆదుకోవాలన్నారు. కౌన్సెలింగ్ ఇచ్చి కేసు రిజిస్టర్ చేసుకునీ వైద్యం అందించాలన్నారు. కేసు నమోదు అయినప్పుడు ఆర్థిక సహాయం అందించాలని ఆయన పేర్కొన్నారు. చివరగా జడ్జి మెంట్ వచ్చినప్పుడు సంపూర్ణ ఆర్థిక మద్దతు ఇవ్వాలని చెప్పారు.

# ప్రేమ పోరాటాలు ఇంకెన్నాళ్లు?...




ఆర్థిక సంస్కరణల అనంతరం ప్రపంచం ఒక గ్రామంగా మారింది. ఫలితంగా భారతీయ సమాజం అనేక మార్పులను స్వీకరించింది. కానీ ఒక్క ప్రేమికుల విషయంలోనే మన సమాజ నైజం మారలేదు. దీనికి కారణం పాతుకుపోయిన కుల వ్యవస్థ. ఇది కేవలం మన దేశంలో మాత్రమే ఉంది. ఏ కులంలో పుట్టినవాడు ఆ కులంలోనే వివాహం చేసుకోవాలి. ఈ దుర్మార్గం ఒక్క మన దేశంలోనే ఉంది. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అని తేడా లేకుండా మనుస్మృతి మానసిక చట్టాలను అమలు చేస్తున్నారు. దీంతో కులం భారతదేశంలో క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన జబ్బుగా మారింది. కులం కట్టుబాట్లను తొలగించడానికి దేశంలో అనేక ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించబడ్డాయి. కుల నిర్మూలన జరగాలని కలలుకన్న వారి ఆశయాలు నేటికీ నెరవేరలేదు. జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కమ్యూనిస్టులు, నాస్తికవాదులు?కుల నిర్మూలనకు అనేక త్యాగాలు చేశారు. కుల వ్యవస్థ కొనసాగింపు వివాహ వ్యవస్థలోనే దాగి ఉందని గ్రహించారు. కుల నిర్మూలన జరగాలని భారత రాజ్యాంగం నిర్దేశిరచుకున్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు ఓ మెట్టులాగా ఉంటాయని భావించింది. కులాంతర వివాహాలను చేసుకున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొన్ని పారితోషకాలు కూడా ఇస్తున్నది. అందుకే ఆ రోజుల్లోనే జ్యోతిబా పూలే పూజారి లేని అభ్యుదయ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా జరిపించారు. వారి అడుగుజాడల్లో నేటి పౌర సమాజం అభ్యుదయ వివాహాలను ప్రోత్సహించే సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉంది. వివాహానికి 21 ఏళ్లు నిండిన యువకుడు, 18 ఏళ్లు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా వుండే హక్కును రాజ్యాంగం కల్పించింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు. ఆస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి. మల్లె పువ్వు లాంటి మనసు, కష్టసుఖాల్లో ఒకరికొకరు కంటికి రెప్పలా కాపాడుకోగలరా అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవిత కాలం కలిసి ఉండడానికి జీవనోపాధి తప్పనిసరి. రెండు మనసులు కలిసి మానసిక ఐక్యత సాధించిన వ్యక్తులు కేవలం కులం కారణంగా దూరం కాకూడదు. పరస్పరం చర్చించుకుని వాటిపై అంగీకారం కుదిరితే ఆదర్శ వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండకూడదు. ఏ అర్హతలు లేకపోయినా పర్వాలేదు కానీ, మా కులం వాడైతే చాలు. అది బాల్యవివాహమైనా లక్షల రూపాయల కట్నాలు పోసైనా, మా కులం వాడికే ఇచ్చి వివాహం చేస్తాను. మా కులం కానీవాడిని ప్రేమిస్తే ఊరుకోం, అవసరమైతే కన్నబిడ్డనైనా కడతేరుస్తాం అనే వారున్న సమాజమిది. తమ కూతురు తక్కువ కులం వాడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నదని, తన అల్లుడిని సుపారీ ఇచ్చి నరికి చంపుతున్నటువంటి ఉదంతాలను కళ్లారా చూస్తున్నాం. ప్రేమికులపై ఎందుకింత కుల, మత విద్వేషాలు? నేడు దేశంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోయాయి. ఆధిపత్య కులరక్కసి విషపు నాగులాగా బసలు కొడుతున్నప్పుడు కుల దురహంకార హత్యలు పెచ్చరిల్లుతున్నాయి. సమాజాభివృద్ధిని కాంక్షించే సామాజిక ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు అభ్యుదయ వివాహాలకు అండగా నిలుస్తున్నప్పటికీ మెజారిటీ సమాజం మనువాద కుల సంస్కృతి అడ్డుగోడల్ని ఛేదించలేకపోతున్నది. ఇది మారాల్సిన అవసరం ఉన్నది. రాజకీయ పార్టీలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ప్రేమించుకున్న వారిని చేరదీసి ఆదర్శ వివాహాలను జరిపించాలి. కుల, మతాంతర పెళ్లిళ్లను ప్రోత్సహించడం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి. కుల దురహంకారుల పంచన చేరి ప్రేమికులను దూరం చేయరాదు. కుల దురహంకార హత్యలు, దాడుల తర్వాత ప్రేమికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీస్ స్టేషన్లకు వెళ్లి తమకు రక్షణ కల్పించాలని దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. వారికి రక్షణ కల్పించాలి. వారి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యతనివ్వాలి. ఇంటి స్థలం ఇచ్చి ఇల్లునిర్మించి ఇవ్వాలి. వారి పిల్లల చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అనేక జీవోలు ఉన్నప్పటికీ అవేవీ అమలుకు నోచుకోవటం లేదు. రాజస్థాన్ ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం చేస్తూ అసెంబ్లీ తీర్మానించింది. మన తెలుగు రాష్ట్రాలలోనూ అసెంబ్లీ చట్టం చేయాలి. పోలీసు వైఖరిలో కూడా తీవ్రమైన మార్పులు రావాల్సి ఉంది. కేవలం వయసు మాత్రమే గీటురాయిగా పరిగణించి అలాంటి వివాహాలను పోలీస్ స్టేషన్‌లోనే జరిపించి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలి. దాడులకు, దౌర్జన్యాలకు చోటు లేకుండా కుల దురహంకార హత్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజ అభ్యుదయం కాంక్షించే అన్ని రాజకీయ పార్టీలు వారి పార్టీలో ప్రతి ఏటా ఎన్ని కులాంతర వివాహాలు జరిపించారో శ్వేతపత్రం విడుదల చేయాలి. అభ్యుదయ వివాహాలు మన దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తాయి. కులరహిత భారత్‌గా రూపుదిద్దుకోవటానికి మొట్టమొదటి మెట్టుగా ఉంటాయి. కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, పౌర సమాజంపైనా ఉంది.


# తెలుగు పత్రికా రంగానికి మార్గ నిర్దేశకుడు 'నార్ల'



(రామ కిష్టయ్య సంగన భట్లు)
94405 95494

నార్ల వెంకటేశ్వరరావు... పరిచయం అక్కర్లేని పేరు. నిర్భయానికి, నిక్కచ్చితత్వానికి, నిబద్ధతకు మారు పేరు. వృత్తి నిబద్ధతతో నిర్వహిం చారు. వృత్తి నిర్వహణ సామాజిక బాధ్యతగా భావించారు. పత్రికా రంగానికి మార్గదర్శకులు, జర్నలిస్టు లకు దిశానిర్దేశకులు. ఆయనొక విజ్ఞాన సర్వస్వం. అయన జీవితం సంస్కరణల మయం. రచన ఏది చేసినా, ప్రక్రియ ఏదైనా, ప్రజా చైతన్యమే ఆయన లక్ష్యం. లక్ష్య సిద్ధి కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందుకే సాగిన వైనం. రచయితగా, నాటకకర్తగా, విమర్శ కుడిగా, అనువాదకుడిగా బహు ముఖ పాత్రలు పోషించిన ఆయన జీవిత పర్యంతం హేతుబద్ధమైన ఆలోచనల ద్వారా సామాజిక స్పృహ కల్పించే ప్రయత్నం చేశారు. ఆంగ్ల భాషలోనూ నిష్ణాతులైనా, తెలుగు ప్రజలకు తన రచనలు చేరువ కావాలనే తలంపుతో, తెలుగు పత్రికా రంగాన్ని కావాలనే ఎంచుకున్నారు. మధ్యప్రదేశ్ లోని జబల్‌పూర్‌లో డిసెంబర్ 1, 1908 జన్మించిన నార్ల, విద్యాభ్యాసం కృష్ణా జిల్లాలో జరిగిం ది. వెంకటేశ్వరరావు ఏప్రిల్ 3, 1958 నుండి ఏప్రిల్ 2, 1970 వరకు రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యునిగా పని చేశారు. స్వరాజ్య, జన వాణి, ప్రజా మిత్ర పత్రికలో పని చేసి, ఆంధ్ర ప్రభ, చివరకు ఆంధ్ర జ్యోతి పత్రికలకు ఎడిటర్ గా విధులు నిర్వర్తించారు. విధి నిర్వహణలో ఎన్నడూ అయన రాజీ పడలేదు. ఆయన సంపాద కీయ రచనలు సూటిదనం, గడుసు దనం, వ్యంగ్యం, చమత్కారం, లోక జ్ఞత, సమయజ్ఞత కల గలిపి ఉండే వి. పండితునికి, పామరునికి తెలు గు భాష అర్థమయ్యే రీతిలో నార్ల సంపాదకీయాలు, రచనలు చేశారు. "వాస్తవమ్ము నార్లవారి మాట" మకుటంతో ఆటవెలదులు రచించారు. "నవయుగాల బాట నార్ల మాట" మకుటంతో 700కు పైగా సందేశాత్మక పద్యాలు రాశారు. 16 ఏకాంకికల సంపుటి వెలువరించారు. నార్ల సొంత గ్రంథాలయంలో 20,000 పుస్తకాలు ఉండేవట అంటే మాటలు కాదు. సంపాదకుడు అనే మాటను అయన అంగీకరించ లేదు. ఆమోదించ లేదు. ఎడిటర్ అనే పదాన్నే వాడేవారు. నార్ల... టంగుటూరి ప్రకాశం, నీలం సంజీవరెడ్డి, , కాసు బ్రహ్మానంద రెడ్డి, ఎన్.జి. రంగా ఎవరినీ వదల లేదు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ చాందసాన్ని విమర్శించక మాన లేదు. ఇందిరా గాంధి, ఆమె కుటుంబ వారసత్వ రాజకీయాల్ని ద్వేషించారు. ఆయన వ్యాసాలను నిరక్షరాస్యులు గ్రామాల్లోని రచ్చబండల దగ్గర చదివి వినిపించుకునే వారంటే ఆయనలోని రచనా వ్యాసంగ శక్తి ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. ఆంధ్రప్రభ నుంచి వైదొలిగిన సందర్భంలో, నార్ల కోసం కొందరు ముఖ్యులు కలిసి ఆంధ్ర జ్యోతి పత్రిక ప్రారంభించారంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతున్నది. గోరాశాస్త్రి మాటల్లో చెప్పాలంటే 'కేవలం సత్వగుణ ప్రధానంగా, అచ్చ తెలుగులో చప్పచప్పగా ఉన్న పత్రికా రచనలో వాడినీ, వేడినీ సృష్టించి, తెలుగు నుడికారంలో ఎంత 'కారం' ఉందో తెలియజెప్పిన వాడు' నార్ల.





"యొక్కలతో తెలుగుభాష డొక్క
పొడవొద్దు...
ఎంత గొప్ప వాడైనా వస్తాడే కాని
విచ్చేయడు...
సంపాదకుడు అనొద్దు ఎడిటర్ అనండి...
బదు వాడేవాడు బదుద్ధాయి.

అంటూ పత్రికా భాష ఎలా ఉండాలో దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఫిబ్రవరి 16, 1985న ఈ లోకాన్ని వీడి వెళ్లిన నార్ల తెలుగు సాహిత్య, పత్రికా రంగాలలో చెరగని ముద్ర వేసి వెళ్లారు.

"ఎడిటరైన వాడు బిడియము చూపుచో
ధాటి తగ్గ
వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత
కక్కుర్తి రాతరా"
"నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి
స్వామి సేవ సేయు
జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ
వాడురా"

అంటూ విలువలు వీడ వలదని హితవు పలికారు. ప్రస్తుత పరిస్థితులలో ఆయన చేసిన మార్గ నిర్దేశం నేటి జర్నలిస్టులకు నిజంగానే శిరోధార్యం.

# ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జర్మనీ

## జపాన్‌ను వెనక్కి నెట్టిన జర్మనీ

## 1.9 శాతం జపాన్ ఆర్థిక వ్యవస్థ జీడీపీ వృద్ధి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 : జపాన్‌ను వెనక్కి నెట్టిన జర్మనీ.. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. గత 14 ఏళ్లుగా మూడో స్థానంలో ఉన్న జపాన్..నాలుగో స్థానానికి పడిపోయింది. ఆర్థిక మాంద్యం ప్రభావానికి లోనవుతున్న జపాన్‌ను వెనక్కి నెట్టి జర్మనీ మూడో స్థానంలో నిలిచింది. తాజా గణాంకాల మేరకు గత సంవత్సరం జపాన్ ఆర్థిక వ్యవస్థ 1.9 శాతం జీడీపీ వృద్ధిని నమోదు చేసుకుంది. గత ఏడాది జపాన్ 4.2 ట్రిలియన్ డాలర్ల వాస్తవిక జీడీపీ నమోదు చేసుకోగా.. జర్మనీ 4.4 ట్రినియన్ డాలర్లు నమోదు చేసుకుంది. దేశంలో వృద్ధుల సంఖ్య పెరగడం, పిల్లల సంఖ్య తగ్గడం జపాన్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ఫలితంగా జపాన్ పోటీతత్వాన్ని, ఉత్పాదకతను కోల్పోతోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. డాలర్‌తో పోలిస్తే యెన్ విలువ పతనం కావడంతో జపాన్ ఆర్థిక పరిస్థితి బలహీనపడింది. డాలర్‌తో పోలిస్తే జపాన్ కరెన్సీ 2022లో దాదాపు 20 శాతం క్షీణించగా, 2023లో ఏడు శాతం పడిపోయింది. ఒకప్పుడు అగ్ర రాజ్యం అమెరికా ఆర్థిక వ్యవస్థను ఛాలెంజ్ చేసిన జపాన్.. ఇప్పుడు క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోతోంది. 1990ల నుంచి జపాన్ ఆర్థిక వ్యవస్థ జోరు తగ్గింది. 2010 నాటి వరకు జపాన్ ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చలామణి అయ్యేది. అయితే ఆ దేశాన్ని చైనా వెనక్కి నెట్టి.. రెండో స్థానాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు చైనా ఆర్థిక వ్యవస్థ పరిణామం జపాన్ కంటే నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. ఇప్పుడు జపాన్ మరో స్థానాన్ని కోల్పోయి.. జర్మనీ కంటే దిగువన నాలుగో స్థానానికి పరిమితం అయ్యింది. యూరప్ దేశాల్లో జర్మనీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది. అయితే జర్మనీ ఆర్థిక పరిస్థితి కూడా ప్రస్తుతం కొన్ని ఆటుపోట్లను ఎదుర్కొంటోంది.జపాన్, జర్మనీ ఆర్థిక వ్యవస్థలు నేలచూపులు చూస్తుండగా.. భారత్ ఆర్థిక వ్యవస్థ పైపైకి దూసుకుపోతోంది. కొన్నేళ్లలో జర్మనీ, జపాన్‌లను భారత్ వెనక్కే నెట్టి.. మూడో స్థానానికి ఎగబాకే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్‌ల తర్వాత ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. జర్మనీలో ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుకుంది. ఇంధన ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో ఆర్థిక వృద్ధి నిలిచిపోయింది. జపాన్, జర్మనీ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. సహజ వనరులు తగ్గుతున్నాయి. ఆ రెండు దేశాలు కార్ల ఎగుమతిలో కఠినమైన పోటీని ఎదుర్కొంటున్నారు. డేటా ప్రకారం, భారతదేశం 2026లో జపాన్‌ను, 2027లో జర్మనీని అధిగమించగలదని అంచనా. కానీ జపాన్ , జర్మనీల్లో నెలకొన్న ప్రతికూల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా భారత్ త్వరలోనే ఈ దేశాలను అధిగమించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఫోర్బ్స్ ప్రకారం, అమెరికా ప్రస్తుతం 27.974 ట్రిలియన్ల డాలర్లతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. 18.566 ట్రిల్లియన్ డాలర్లతో చైనా రెండో స్థానంలో నిలుస్తోంది. 4.730 ట్రిల్లియన్ డాలర్లతో జర్మనీ మూడో స్థానంలో, 4.291 ట్రిల్లియన్ డాలర్లతో జపాన్ నాలుగో స్థానంలో ఉన్నాయి. భారతదేశం 4.112 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది.

# హోంగార్డు కుటుంబానికి రూ. కోటి పరిహారం ఇవ్వాలి

## కేసీఆర్ ను డిమాండ్ చేసిన మంత్రి కోమటి రెడ్డి



నల్గొండ,ఫిబ్రవరి14 : బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి స్పందించారు. "అసెంబ్లీలో చెప్పాల్సిన విషయాలను.. సభకు రాకుండా దుమ్మాలు కొట్టి.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి.. బహిరంగ సభలు పెట్టి అమాయకుల ప్రాణాలు తీయడం మానుకోవాలని" మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హితవు పలికారు. సభకు రావాలని ప్రతిరోజు ఆహ్వానాలు పంపినా.. కేసీఆర్ వైపు నుంచి స్పందనం లేకపోవడం ఆయన దొరతనానికి నిదర్శనమని మంత్రి కోమటరెడ్డి అన్నారు. కేసీఆర్ వైఖరిని ప్రజలంతా గమనిస్తున్నారని, తగిన సమయంలో వారే గట్టిగా బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. దేశంలోనే అత్యంత భారీగా తొమ్మిది వందల కోట్ల పార్టీ ఫండ్ కలిగిన పార్టీ బీఆర్ఎస్ అని విమర్శించారు. నల్గొండ వద్ద ఎమ్మెల్యే లాస్యా నందితా కారు క్రింద పడి చనిపోయిన హోంగార్డు నవ కిషోర్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అసందర్భంగా, అవసరం లేకున్నా.. వందల కోట్లు ఖర్చుపెట్టి 30వేల మందితో సభ ఏర్పాటు చేశారన్నారు. అబద్ధాలు, అసత్యాలు చెప్పి ప్రజలను ఆగం చేయాలని చూస్తున్నారు. ఇలా కుట్రలు చేయడం కేసీఆర్?కు తగదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్ అయ్యారు. అధికారం పోయినా బీఆర్ఎస్ నాయకులకు అహంకారం తగ్గలేదని వందలాది కార్లతో ర్యాలీలు పెట్టి ఓ నిరుపేద హోంగార్డు ప్రాణం తీయడం ఎంత వరకు సబబని నిలదీశారు. చనిపోయిన హోంగార్డుకు వ్యక్తిగతంగా రెండు లక్షల ఆర్థిక సహాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి.. ప్రభుత్వం తరఫున ఆయన భార్యకు ఉద్యోగం, వారి పిల్లల చదువులు పూర్తయ్యే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జీ.ఓ.నెం. 46 పెట్టి నల్గొండ యువత పొట్టగొట్టిన కేసీఆర్.. సభ పెట్టి ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా కేసీఆర్ అండ్ కో తమ స్వార్ధ రాజకీయాలకు అమాయకులను బలితీసుకోవడం మానుకొని.. హోంగార్డు కుటుంబానికి తక్షణం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

## జమ్మూ కాశ్మీర్ లోనూ చేజారిన మిత్రపక్షం!!



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాటైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఒక్కొక్క పార్టీ కూటమి నుంచి వైదొలుగుతున్నాయి. ఇప్పటికే కూటమిలో ప్రధాన పార్టీలు కీలక సమావేశాలకు డుమ్మా కొడుతున్నాయి. ఇటీవల మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి మనువడు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇస్తూ బీజేపీలో చేరారు. ఆయన దారిలో పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇక ఆమ్ ఆద్మీ కూడా కూటమిని విస్మరించి లోక్ సభ ఎన్నికలపై గురి పెట్టింది. తాజాగా కూటమికి మరో మరో ఎదురుదెబ్బ తగిలింది. నేషనల్ కాన్ఫరెన్స్ రాబోయే ఎన్నికల్లో ఒంటరిగా వెళ్లాలని తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకోకుండా నేషనల్ కాన్ఫరెన్స్ తన మెరిట్‌తో ఎన్నికల్లో పోటీ చేస్తుందని పార్టీ నేత ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు. "సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంతవరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేయాలనుకుంటున్నాను. దాని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీనిపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని అబ్దుల్లా ఈ సందర్భంగా స్పందించారు. మూడు సార్లు మాజీ జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి, భారతదేశ కూటమికి బలమైన వోటర్. ప్రతిపక్ష కూటమి అయిన ఇండియాకు అన్ని సమావేశాలకు హాజరయ్యారు. అబ్దుల్లా తన పార్టీ ఈ ఆకస్మిక నిర్ణయం ఎందుకు తీసుకుందో వివరించలేదు. "ఈ కూటమిపై ఇకపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని మిస్టర్ అబ్దుల్లా అన్నారు. గత నెలలో మిస్టర్ అబ్దుల్లా ఇండియా కూటమి సీట్ల షేరింగ్ ఏర్పాట్లపై ఏకాభిప్రాయం లేకపోవడం గురించి ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ కేంద్ర మంత్రి కపిల్ సిబల్ యొక్క యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ మిస్టర్ అబ్దుల్లా ఒక ఒప్పందానికి రావాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. "మనం దేశాన్ని రక్షించాలంటే, మనం విభేదాలను మరచిపోయి దేశం గురించి ఆలోచించాలి" అని పేర్కొన్నాడు. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించి ఇటీవలే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అబ్దుల్లాకు సమన్లు జారీ చేసింది. సంబంధం లేని పార్టీల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం, అసోసియేషన్ ఖాతాల నుండి వివరించలేని నగదు ఉపసంహరణల ద్వారా నిధులను స్వాహా చేశారనే ఆరోపణలున్నాయి.

# ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం

నిబంధనలను గమనిస్తే.. పారదర్శకత నీటిమూటలాగ కనిపిస్తుంది. నగదు మూలాల గురించి డోనర్(వ్యక్తి/సంస్థ) వెల్లడించాల్సిన అవసరం లేదనేది ఓ నిబంధన. రాజకీయ పార్టీలు కూడా ఆ విరాళాలు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఇలా కొనుగోలు చేసిన బాండ్లను డోనర్లు ఏ రాజకీయ పార్టీకి అందజేశారన్నవిషయం వారు వెల్లడిస్తే తప్ప బయట ప్రపంచానికి తెలియదు.తమ లాభనష్టాల నివేదికలో కంపెనీలు ఈ ఎన్నికల బాండ్లను చూపించనక్కర్లేదు. పైగా కార్పొరేట్ విరాళాలు 7.5% మించరాదన్న సూత్రం ఈ బాండ్ల విషయం లో వర్తించదు. అలాగే కంపెనీలు ఏవైనా 3 ఏళ్లుగా మనుగడలో ఉంటే.. రాజకీయ పార్టీలకు విరాళాలు అందజేసేందుకు అర్హత ఉన్నట్టే. డొల్ల కంపెనీలకు ఊతమిచ్చేందుకు ఇది పరోక్షంగా దోహదపడుతుందనేది సుస్పష్టం. నల్లధన ప్రవాహానికి ఇదో రాచమార్గంగా మారిందనేది అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) వాదన. ఎన్నికల బాండ్లను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో ఏడీఆర్ 2017లో పిటిషన్ వేసింది. 2019, 2021లలో బాండ్ల జారీపై స్టే కోరినా .. సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్బీఐ మాత్రమే బాండ్లను జారీ చేస్తుంది కాబట్టి.. కొనుగోలుదారుల వివరాలను తెలుసుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీలు ఈ సమాచారాన్ని తమకు అనువు గా వినియోగించుకునే ప్రమాదమూ ఉంది. లెక్కలకు మించి ఆదాయం ఉన్న సంస్థలు/వ్యక్తులు బాండ్లను విరాళంగా అందజేసి.. అధికార పార్టీలను ప్రసన్నం చేసుకునే సౌలభ్యం ఈ పథకంలో ఉండటం గమనార్హం. బాండ్ల ద్వారా విరాళాలు అందుకోవడంలో అధికార పార్టీలదే అగ్రస్థానమనేది సుస్పష్టం. ఏడీఆర్ తన పిటిషన్లో ఎన్నో విషయాలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చింది. ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు సమర్పించిన ఆడిట్ నివేదికలు, ఆదాయపన్ను నివేదికలను పరిశీలిస్తే ఎన్నికల బాండ్లతో అధిక లబ్ధి చేకూరింది బీజేపీకేనని తెలుస్తోంది. ఏడీఆర్ నివేదిక మేరకు 2019–20లో బీజేపీ అత్యధిక మొత్తంలో (రూ.1651.022 కోట్లు) ఖర్చు చేసింది. కాంగ్రెస్(రూ.998.158 కోట్లు), టీఎంసీ(రూ.107.277కోట్లు) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఆ ఏడాది రాజకీయ పార్టీలు నగదుగా మార్చుకున్న బాండ్ల విలువ రూ.3429.56 కోట్లు. ఆ మొత్తంలో నాలుగు ప్రధాన రాజకీయ పార్టీలు(బీజేపీ, కాంగ్రెస్, టీఎంసీ, ఎన్సీపీ) 87.29% మేర దక్కించుకున్నాయి. అనేక దేశాలు ఎన్నికల్లో బ్లాక్ మనీ ప్రభావాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని కేంద్రం సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది. భారత్ లో నల్లధనాన్ని అరికట్టడానికి డిజిటల్ పేమెంట్ విధానం అమలు చేస్తున్నామని తెలిపింది. 2.38 లక్షల డొల్ల కంపెనీలపై యాక్షన్ తీసుకున్నామని పేర్కొంది. వైట్ మనీ రాజకీయ పార్టీలకు విరాళాలుగా అందేలా చేయడానికి ఎన్నికల బాండ్ల పథకం ఉద్దేశమని చెప్పింది. అధికార పార్టీకే అధిక విరాళాలు ఎందుకు వెళ్తున్నాయని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ ప్రశ్నించారు. కారణమేంటని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల ద్వారా సమకూరిన నిధులను ఎన్నికల సంఘం వద్ద ఉంచి.. అన్ని పార్టీలకు సమానంగా పంపిణీ చేయాలని సూచించారు. అప్పుడు అసలు విరాళాలే రావని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమాధానమిచ్చారు. ఈ పిటిషన్లపై కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సుప్రీంకోర్టులో అఫిడవిట్ సమర్పించారు. ఎన్నికల బాండ్ల నిధుల మూలాలకు సమాచారం తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు లేదని ఈ అఫిడవిట్ లో పేర్కొన్నారు.

## దండేపల్లి గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

ఎల్కతుర్తి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు) :





ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్ ఢీకొని వర్ధిల్లి పురుషోత్తమ రావు 48 అనే రైతు ఇసుక ట్రాక్టర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు పొలము గట్టున ఉన్న రైతులందరూ ఇసుక ట్రాక్టర్ల ఆగడాలకు అంతే లేకుండా పోయిందని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే అధికారులు వచ్చి పోతున్నారని, మామూలు సమయంలో చోద్యం చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు కానీ పోలీసులు కానీ పట్టించుకోని కఠిన చర్యలు తీసుకోవాలని అక్కడ రైతులు కోరారు. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు భార్య ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రికి తీసుకువెళ్లారు మృతుని బంధువులు దండేపల్లి గ్రామ ప్రజలు శోక సముద్రంలో మునిగారు పోస్టుమార్టం నిమిత్తము మృతదేహాన్ని హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఇసుక ట్రాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజకుమార్ తెలిపారు.

## జిల్లా ట్రస్మా అధ్యక్షుడికి సన్మానం

జగిత్యాల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):



జిల్లా నూతన ట్రస్మా అధ్యక్షులుగా శ్రీధర్ రావు ఎన్నికయిన సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఈ నెల 24 శనివారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధిచిన మోటివేషన్ కెరియర్ గైడెన్స్ 1 గంట క్లాస్ జగిత్యాల పట్టణంలో ఓ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ తెలిపారు. ప్రతిభ పోటీలు పాఠశాల లెవల్ లో పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ జగిత్యాల అధ్యక్షులు శివ సాయి రెడ్డి, పట్టణ కార్యదర్శి సంజయ్, జిల్లా సహాయ కార్యదర్శి రాహుల్, కౌన్సిల్ సభ్యులు నాగరాజ్, గర్ల్స్ కన్వీనర్ కో కన్వీనర్లు నాగరాణి, సౌమ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ కార్యాలయానికి తాళం

### వేసి నిరసన తెలిపిన చెరుకు రైతులు

మల్లాపూర్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):



మం. రాఘవ పేట గ్రామానికి చెందిన దాదాపు 20 మంది రైతులు గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ ఒప్పందంతో దాదాపు 22 ఎకరాలలో చెరుకు పంట వేశారు. ముందస్తు అగ్రిమెంట్ ప్రకారం చెరుకు కటింగ్ వర్కర్స్ ను పంపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, గత రెండు నెలలుగా చెరుకు కటింగ్ వర్కర్స్ ను పంపించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతుల ఆరోపిస్తున్నారు. మరో పది రోజులలో ఫ్యాక్టరీ క్రషింగ్ ఆగిపోతుందని, తర్వాత తమ పరిస్థితి ఏంటని రైతులు ఆందోళన చెందుతున్నారు. గాయత్రి ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే స్పందించి తమ చెరుకును కటింగ్ చేయాలని డిమాండ్ చేసిన రైతులు.

## మానస ఎక్సలెన్స్ స్కూల్లో అన్యువల్ అథ్లెటిక్,స్పోర్ట్స్ మీట్ ప్రారంభ వేడుకలు



జగిత్యాల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):

జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ పాఠశాలలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అన్యువల్ అథ్లెటిక్ మరియు స్పోర్ట్స్ మీట్స్ కార్యక్రమం ఫిబ్రవరి 15 నుండి 17 వరకు స్థానిక థరూర్ క్యాంప్ రామాలయం దగ్గర గల తెలంగాణ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రజితారావు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక, శారీరక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా అన్ని రకాల క్రీడలలో అనగా కబడ్డీ, కోకో ,బ్యాడ్మింటన్, డిస్కస్ త్రో ,రన్నింగ్ ,టెన్నికాయిట్, లాంగ్ జంప్, షాట్ పుట్ , సాఫ్ట్ బాల్ మొదలగు క్రీడలలో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి, ప్రతిభావంతులను వెలికితీసుటకు పోటీలను గురువారం స్థానిక రామాలయం దగ్గర గల తెలంగాణ క్రీడా ప్రాంగణంలో జగిత్యాల జిల్లా ప్రైవేట్ యాజమాన్యాల సంఘం ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి శ్రీధర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రజితారావు, డైరెక్టర్ హరి చరణ్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత అల్పాహార కార్యక్రమం

### లయన్స్ క్లబ్, కోటి నవదుర్గ కోరుట్ల ఆధ్వర్యంలో

కోరుట్ల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు)



లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320జీ వారు నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల మరియూ కోటి నవ దుర్గ వారి అధ్వర్యంలో ఉచిత అల్పాహారం ఈ రోజు ఉదయం 8:35 ని లకు , కోరుట్ల లోని సివిల్ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా క్లబ్ తరపున ప్రతీ రోజు సుమారు 150 మంది కి హాస్పిటల్ ఆవరణలో ఉచిత అల్పాహారం అందివ్వడం జరుగుతోంది. ఈ సంధర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ వనపర్తి చంద్ర మోహన్ మాట్లడుతూ రోజూ ఉచిత అల్పాహారం అందివ్వడం వల్ల ఆసుపత్రికి వచ్చే వారు, అందులో అడ్మిట్ అయినవారు, వారి వెంట ఉండే వారు అందరికి ఉపయోగం కలుగుతుందని అందరూ కూడా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇట్టి కార్యక్రమంలో జిల్లా హంగర్ రిలీఫ్ కోర్ టీమ్ మెంబర్ లయన్ ఉషా కిరణ్ ఎలిమిల్ల మాట్లడుతూ ప్రస్తుతం రోజూ ఉదయం అల్పాహారం అందిస్తూ భవిష్యత్తు లో మధ్యాహ్నం భోజనం కూడా అందించే ఏర్పాట్లు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ రోజు జరిగిన అల్పాహార వితరణ కు లయన్ గుంటుక చంద్ర ప్రకాష్ - కవిత దంపతులు వారి పెళ్ళిరోజు పురస్కరించుకొని ఆర్థిక సహకారం అందివ్వడం జరిగింది. ప్రతి రోజూ కూడా ఎవరైనా దాతలు వారి వారి పుట్టిన రోజు కానీ, పెళ్ళి రోజు కానీ ఏదైనా ఇతరత్రా సందర్భాన్ని పురస్కరించుకొని ఇట్టి కార్యక్రమంలో తమ వంతు ఆర్థిక సహకారం అందించి ఇట్టి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి చంద్ర మోహన్, కుందారపు మహేందర్ కోరడం జరిగింది. ఈ నాటి ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సుపెరెండెంట్ డాక్టర్ వేముల సునీత మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఉచిత అల్పాహార కార్యక్రమం కూడా దూరం నుండి ఆసుపత్రికి వచ్చే వారికి ఇక్కడ అడ్మిట్ అయినవారికి చాలా ఉపయోగ కరంగా ఉంటుందని , భవిష్యత్ లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ సీనియర్ నాయకులు గుంటుక చంద్ర ప్రకాష్, అల్లాడి ప్రవీణ్, చాప కిషోర్, ఎలిమిల్ల ఉషా కిరణ్, పోతని ప్రవీణ్ కుమార్,జోన్ ఛైర్మెన్ అల్లాడి శోభ, మహిళా క్లబ్ సెక్రెటరీ కుందారపు ప్రేమలత, కటుకం శంకర్, ఎలిమిల్ల రామ్ నారాయణ, కనపర్తి శ్రీనివాస్, జక్కని ధనుంజయ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల కేసులపై ఆర్డీవోల తీర్పులు

జగిత్యాల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):



వయోవృద్ధులను కొడుకులు, కోడళ్ల వేధింపులు, నిరాదరణకు గురి చేస్తున్న కేసుల్లో జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంరక్షణ చట్టము ట్రిబ్యునల్ చైర్మన్లు అయిన జగిత్యాల డివిజన్ ఆర్డీవో కే. నర్సింహా మూర్తి, కోరుట్ల డివిజన్ ఆర్డీవో సోమ రాజేశ్వర్ లు వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద ఇచ్చిన తీర్పులను తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. జగిత్యాల డివిజన్ పరిధి లోని రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన కాయితి బుచ్చమ్మ ను నిరాదరిస్తున్న చిన్నకుమారుడు మాత్రమే పోషణ,వైద్య ఖర్చులు చూసుకుంటున్నాడని, రెండో కుమారుడు, కోడలు అన్నం పెట్టకుండా ,పోషణ,వైద్య ఖర్చులు ఇవ్వకుండా వేధింపులకు నిరాదరణకు గురి చేస్తున్నారని,పెద్ద కోడలు కూడా చూసుకోవడం లేదని జగిత్యాల ఆర్డీవోకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ప్రతినిధుల సాయం తో ఫిర్యాదు చేసింది. ఈ కేసులో ఆర్డీవో విచారణ జరిపి వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 ఛాప్టర్ -2 సెక్షన్ 9(1) (2) ప్రకారం ఇద్దరు కొడుకులు,పెద్ద కోడలు సమానంగా పోషణ,బాగోగులు ,వైద్య పర ఖర్చులు చూసుకోవాలని,బుచ్చమ్మ ను ఎలాంటి వేధింపులు,నిరాదరణకు గురిచేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో ఆదేశాలు జారీ చేస్తూ తీర్పునిచ్చారు. కోరుట్ల పట్టణానికి చెందిన గంగాధరి దుబ్బయ్య అనే తండ్రి కేసులో కుమారుడు తన తల్లిదండ్రులకు నివాసానికి ప్రత్యేక గది కేటాయించాలని, ప్రతినెలా పోషణ ఖర్చులు చెల్లించాలని కోరుట్ల డివిజన్ ఆర్డీవో తీర్పు నిచ్చారు. కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ నివాసి ముద్దుల గంగారెడ్డి అనే తండ్రి కేసులో కూతురు ,మనుమడు పోషణ ఖర్చులు ప్రతి నెలా రూ.6 వేలు చెల్లించాలని తీర్పు నిచ్చారు. బీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన ఆర్మూర్ లచ్చవ్వ కేసులో తల్లిదండ్రులు నివసిస్తున్న ఇంటిని వెంటనే కుమారుడు మరమ్మతులు చేయించాలని,తండ్రి నుంచి పొందిన అస్తిలో సోదరికి 2గుంటలు రిజిస్ట్రేషన్ చేయాలని,తల్లికి పోషణ ఖర్చులు,వైద్యఖర్చులు ప్రతినెలా భరించాలని, భూములకు సంబంధించి తండ్రిపై వేసిన కోర్టు కేసులు వెనక్కి తీసుకోవాలని కోరుట్ల డివిజన్ వయోవృద్ధుల చట్టం ట్రిబ్యునల్ చైర్మన్,ఆర్డీవో సోమ రాజేశ్వర్ తీర్పు నిచ్చారు. ఈ కేసుల విచారణలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి, జగిత్యాల డివిజన్, పబ్బా శివానందం, గంటేడి రాజ్ మోహన్, నల్ల లక్ష్మీ నారాయణ కోరుట్ల డివిజన్, చట్ట సెక్షన్ సహాయకులు పద్మజ జగిత్యాల డివిజన్, కీర్తి కోరుట్ల డివిజన్, కేసుల సంబంధించిన తల్లిదండ్రులు, కొడుకులు,కోడళ్ళు,పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

మేడిపల్లి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):





మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో, రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీ.ఐ. ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ శ్యామ్ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

**హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగిన శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్, ఎంపీ కవిత, కొప్పుల ఈశ్వర్, వద్దిరాజు రవిచంద్ర, సత్యవతి రాథోడ్, గిరిజన మహిళలు**



## మృతిచెందిన కుతుంబానికి ఆర్థిక సహాయం



వేలేర్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):

వేలేర్ మండల కేంద్రంలో కూరపాటి ఆగయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్. వేలేరు మండల కేంద్రంలోని 2వ వార్డుకు చెందిన కూరపాటి ఆగయ్య ఇటీవల మరణించగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసి ఈ రోజు ఆగయ్య దశదిన కర్మ నిర్వహిస్తున్న బాదితకుటుంబానికి 25 కిలోల రైస్ బ్యాగ్ అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్. ఈ కార్యక్రమంలో వేలేరు యూత్ అద్యక్షులు ఇట్టబోయిన భరత్, ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, పద్మశాలి కుల సంఘ పెద్దలు గజ్జెల్లి కుమారస్వామి, కూరపాటి చ్నంద్ర శేఖర్, కూరపాటి శ్రీకాంత్, రాకేష్, అజయ్, సలీం, శివ, బన్ని, రవి పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన పంచాయితీ సిబ్బందికి సన్మానం

చిగురుమామిడి ఫిబ్రవరి 15 ( ప్రజామంటలు):




చిగురుమామిడి మండలంలో 17 గ్రామాల్లో ప్రతీ గ్రామంలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది గ్రామ సభలో వచ్చే ఎండాకాలంలో త్రాగునీటి కోసం తీసుకునే చర్యలపైన, పారిశుద్ధ్యంపట్ల తీసుకునే చర్యల పైన గ్రామ ప్రజలందరూ కలిసి చర్చించడం జరిగింది ఇందుర్తి గ్రామ పంచాయతీకి నూతనంగా బాధ్యతలు తీసుకున్న ప్రత్యేక అధికారి శ్రవణ్ కు గ్రామ ప్రజలు శాలువాతో కప్పి సత్కరించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పారిశుద్ధ ముగింపు గ్రామసభలో గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలు కప్పి వారిని సత్కరించడం జరిగింది. ఇట్టి గ్రామసభలో ఎంపీటీసీ అందే స్వప్న పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు వివోఏలు తదితరులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

prajamantalau daily pages (16-02-24)F_times of varha main (13-2).qxd 2/16/2024 5:43 AM Page 5



# ఘనంగా సేవాలాల్ 285వ జయంతి

**కోరుట్ల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):**



గిరిజన మత గురువు సేవాలాల్ 285వ జయంతి ని కోరుట్ల పట్టణంలోని బంజారా నగర్ కాలనీలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ పుప్పాల ప్రభాకర్ మాట్లాడుతూ.... గిరిజనుల అభివృద్ధి కి వారిని సరైన మార్గంలో నడిపించడానికి మార్గదర్శనం చేసిన మత గురువు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. అలాగే కాలనీ వాసులు ఫూల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ మా కుల గురువు మాకు మంచి, చేడులను భోధించి మేము ఒక మంచిమార్గంలో వెళ్ళడానికి కృషి చేసిన మహనీయుడు అని ఆ మహనీయుని జయంతిని మా గిరిజనులందరు ఒక వేడుకగా జరుపుకుంటా మని ఆయన జయంతి మా ఇండ్లలో ఒక పండగ వాతావరణాన్ని తలపిస్తున్నదని తెలిపారు. అదేవిదంగా ఇంతకు ముందున్న ప్రభుత్వాలకు సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటించాలని మేము ఎన్ని సార్లు విన్న వించినా పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన అభివృద్ధి ని కాంక్షించి ఈ జయంతి రోజు ఒక్క గిరిజన ఉద్యోగులకు సెలవు గా ప్రకటించడం హర్ష దాయకమని ఇందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రాజు నాయక్ బల్ రాం నాయక్, సజ్జయ్, శంకర్, క్షపతి, గేమ్య, బాలు, నౌశిలాల్ మరియు మహిళలు పాల్గొన్నారు.

### రేగోడ్ లో శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి

**రేగోడ్ ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):**

మెదక్ జిల్లా రేగోడ్ మండలం కేంద్రం లోని 285 జయంతి పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ స్కూల్ పహరి గోడ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట కొరకు రేగోడు మండలంలోని గిరిజన తండావాసులు భూమి పూజ జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి వందల సంఖ్యలో గిరిజన వాసులు రేగోడు మండల ప్రాంతానికి వచ్చేసి ఈ పూజలు ఘనంగా నిర్మించారు మరియు మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పూజా నిరంతరం జై భవాని జై సేవాలాల్ అని నినాదాలతో హోరింతించారు అలానే ప్రతి తాండలో బోగ్ బండార్ కార్యక్రమం జరుపుకొన్నారు. లక్ష్మణ్ టీచర్ మాట్లాడుతూ.... సేవాలాల్ మహారాజ్ 1739లో మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లాలో గుత్తి బళ్ళారి లో జన్మించారు. అక్కడి నుండి సంచరిస్తూ ప్రతి గిరిజన తండాల్లో తిరుగుతూ.... గిరిజనులను భక్తి మార్గంలో నడిపే విధంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. చిన్న పెద్దలు తేడా లేకుండా ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కులకర్ణి శ్యామ్ రావు. దిగంబర్ పటేల్. జెడ్పిటిసి యాదగిరి. మున్నూరు కిషన్ సంగమేశ్వర్. చోటు మియా. నరేంద్ర దొర, శంకరప్ప, ఫాజిల్, రేగోడు ఎంపిపి సరోజ సాయిలు, ఏఎస్ఐ మల్లయ్య, మెదక్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పిర్యానాయక్, సగ్యా నాయక, లక్ష్మణ్ టీచర్, కిషన్ నాయక్, అంబర్యానాయక్, రాజా నాయక్, పులియ నాయక్, భీమ్లా నాయక్, విట్టల్ నాయక్, లక్ష్మణ్ నాయక్, దశరథ్ నాయక్, శీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.





## బ్రహ్మోత్సవాలలో చిగురుమామిడి మండల కళాకారుల భజన

**చిగురుమామిడి ఫిబ్రవరి 15 ( ప్రజామంటలు):**



కరీంనగర్ శ్రీవెంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో చిగురుమామిడి మండలంలోని రేకొండ చిగురుమామిడి సుందరగిరి తదితర గ్రామాల కళాకారులు హాజరై గత నాలుగు సంవత్సరాల నుండి చేస్తున్న భజన కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరికి దేవాలయ కార్యక్రమ నిర్వాహకులు మరియు సాంస్కృతిక శాఖ ఇన్చార్జి సల్వాజీ ప్రవీణ్ చేతుల మీదుగా అందరికీ స్వామివారి శాలువా ప్రశంస పత్రంతోపాటు మండల కళాకారుల టీంకు శ్రీవెంకటేశ్వర స్వామి వారి మెమొంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాధారపు సంపత్, కళాకారులు మొగిలి బొందయ్య, గందె కొమురయ్య, నిలిగొండ కిషన్, దుద్దేల రవి, కుతాడి కొమురయ్య, మోరా వెంకటమల్లు, వర్ణ కుమార్ రెడ్డి, డా. పెనుకుల తిరుపతి, పోరండ్ల సంపత్ రెడ్డి, వెంకటరెడ్డి, రాజయ్య, కొమురయ్య, రాజవ్వ, గూడెం లక్ష్మి, లతాశ్రీ, బాలకృష్ణ, మర్రి సత్తయ్య, జున్నూరి లక్ష్మయ్య, దుడ్డెల వెంకటయ్య, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక సదుపాయాలకు నిధులు



### మంజూరి చేయాలని అసెంబ్లీలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):**

రాష్ట్రం లోనే ఎక్కడా లేని విధంగా 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయటం జరిగిందన్నారు. త్రాగు నీటి సౌకర్యం కూడా పూర్తి అయిందని డబల్ బెడ్ రూం ఇండ్లకు కరెంట్, డ్రైనేజీ, రహదారుల, మౌలిక సదుపాయాల కోసం నిదులు సైతం మంజూరు అయ్యాయన్నారు. టియూఎఫై డిసి నిదులు డబల్ బెడ్ రూం ఇండ్ల కు కేటాయించరాదన్న విషయం దృష్టికి వచ్చిందని, జగిత్యాల పట్టణ పేదరిక నిర్మూలన కోసం కేటాయించిన కాలనీ కాబట్టి టియూఎఫ్ ఐ డి సి నిదులు మంజూరు చేయాలని,మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని సభ ద్వారా ఇంచార్జి మంత్రి ని కోరుతున్నా అని అన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా గతంలో మంజూరు చేసిన ప్రొసీడింగ్స్ ద్వారా కొందరు నిరుపేదలు ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది అని ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి ఇందిరమ్మ ఇళ్ళ పథకం లో చేర్చి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేలకు కేటాయించిన విధంగా ఏ సిడిపి నిదులు కేటాయింపు చేయాలని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేలకు ప్రోటోకాల్ అమలు చేయాలని సభ ద్వారా స్పీకర్ ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కోరారు.

## పట్టణంలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు

**జగిత్యాల ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):**



జిల్లా కేంద్రంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, 285 వ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీ లోని బంజారా భవన్ లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు భూక్యా జవహర్ లాల్ మాట్లాడుతూ.... సేవాలాల్ సెవాలాల్, బంజారాల ఆరాధ్య దైవమని బంజారాలలో వలసలు ఆపి సత్ప్రవర్తనతో బాధ్యతాయుతమైన జీవనం గడపాలి అని, అనేక మార్పు తెచ్చారని, ఆవులను మీపుతు ఆవుల లో సర్వ దవతలు ఉన్నాయి అని ప్రచారం చేస్తూ అనేక రాష్ట్రాలు తిరుగుతూ మహారాష్ట్ర లోని 'పౌర ఘడ్ లో సజీవ సమాధి అయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయక్, దశరథ్ నాయక్, జగిత్యాల జిల్లా ఐ ఎన్టి యూసి అధ్యక్షులు నూనావత్ రాంజీ నాయక్, బాలు, గోపాల్, సుందర్, రమేష్, ప్రకాశ్, రత్నం ప్రవీణ్ కౌన్సిలర్ , దేవేందర్ నాయక్, ఏఈఓ గంగాధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సూరంపల్లి పరశురామ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సోషల్ మీడియా నాయకులు



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):**

బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురాం తండ్రి సూరంపల్లి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ నియోజకవర్గం మండల సోషల్ మీడియా అధ్యక్షులు. ఈ సందర్భంలో అరుణ్ కుమార్ గుండేటి సతీష్, మర్రీ మల్లేష్ యాదవ్, ఇరుగు రమేష్, కాయిత నవీన్ రెడ్డి, బస్వారాజు నాగరాజు, మాటూరి ప్రేమ్ కుమార్, వజ్జపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి మండల ఎంపీడీవోగా నాగంపల్లి వీరేశం బాధ్యతలు స్వీకరణ

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):**




మండల నూతన ఎంపిడిఓగా నాగంపల్లి వీరేశం గురువారం బాధ్యతలు స్వీకరించారు. లోక్ సభ ఎన్నికల దృష్ట్యా బదిలీల్లో భాగంగా గీసుకొండ మండల ఎంపిడిఓగా పనిచేసిన వీరేశం భీమదేవరపల్లి మండలానికి బదిలీపై వచ్చారు. గత ఎంపిడిఓ భాస్కర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలానికి బదిలీపై వెళ్ళారు. ఎంపీడీవోకు ఎంపీపీ జక్కుల అనిత, మండల పంచాయతి కార్యదర్శులు, సిబ్బంది తదితరులు కలిసి ఎంపీడీవో కు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలు సహకరించాలని కోరారు.

## గ్రామ పంచాయితీ సిబ్బందికి సన్మానం



**గొల్లపల్లి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):**

గొల్లపల్లి మండలంలో 27 గ్రామాల్లో ప్రతీ గ్రామం పంచాయతీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో వచ్చే ఎండాకాలం లో త్రాగునీటి కోసం తీసుకునే చర్యలపైన, పారిశుద్ధ్యం పట్ల తీసుకునే చర్యలపై గ్రామ సమస్యలపై చర్చించారు. గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారి సాయి బాబా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పారిశుద్ధ ముగింపు గ్రామసభలో గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలు కప్పి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, గురిజిల్ల బుచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధు, మహేష్, సాయి, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో విద్యార్థులకు పరీక్షల ఆందోళనపై



### మానసిక వైద్యులచే అవగాహన

### పలు సూచనలు చేసిన డా. ప్రహసిత్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):**

తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ముల్కనూర్ నందు ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఆందోళనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్యులు డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షల సమయంలో ఆందోళన అవసరము లేదని, ఇతర విద్యార్థులతో పోల్చుకోవడం తగదని అన్నారు. మార్కులు సాధించకపోతే జీవితం ఏమవుతుందోనన్న ఆలోచనలు, ఫెయిల్ అవుతామోనని అనే భయానికి లోను కాకుండా ఉల్లాసంగా, ఉత్సాహంగా పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ప్రణాళికా బద్ధంగా రివిజన్ చేసుకోవాలన్నారు. రోజూ కనీసం అరగంటసేపు శారీరక వ్యాయామం చేస్తే ఆరోగ్యం, మెదడు చురుగ్గా పని చేస్తుందని అన్నారు. సామాజిక దృక్పథంతో ముందుకు వెళ్ళాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్యులు డా. ప్రహసిత్ తో పాటుగా పాఠశాల ప్రిన్సిపల్ కుమార్, సదానందం, కవిత, రమాదేవి, శంకర్, సంధ్య ఉపాధ్యాయ బృందంతో పాటు ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యటనకు మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్

### బేగంపేట ఏయిర్ పోర్టులో ఘన స్వాగతం

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):**



మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ రాష్ట్ర పర్యటనకై గురువారం హైదరాబాద్ చేరుకున్నారు. ఈసందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో సీఎం కు బీజేపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ ఎన్నికల పోలింగ్ బూత్ కార్యవర్గ సభ్యుల సమావేశంతో పాటు కొమురవెల్లి రైల్వే స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనేందుకై సీఎం రాష్ట్రానికి వచ్చారు. బేగంపేట ఎయిర్ పోర్టు వద్ద కేంద్ర కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మన్, మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి, రాష్ట్ర బీజేపీ యువమోర్చా నాయకులు మర్రి పురూరవరెడ్డి సీఎంకు పుష్పగుచ్ఛం అందచేసి, ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ నుంచి భారీ సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ నేతలను పరామర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజామంటలు):**

బన్సీలాల్ పేట్ డివిజన్ కు చెందిన బీజేపీ నాయకులు వై. శ్రీనివాస్,వై. సురేష్ లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరామర్శించారు. సీసీ నగర్ కు చెందిన శ్రీనివాస్, సురేష్ ల మాతృమూర్తి రాజమణి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొన్న కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బీ. శ్యామ్ సుందర్ గౌడ్, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి టి. రాజశేఖర రెడ్డి తో కలసి గురువారం సీసీ నగర్ లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రాజ్‌కోట్ రివర్స్ స్వింగ్‌కు అనుకూలం

హైదరాబాద్, విశాఖపట్నంలో ఉన్నట్లే రాజ్‌కోట్‌లో పిచ్ ఉంటుందని టీమిండియా మాజీ పేసర్ జహీర్ ఖాన్ అన్నాడు. రాజ్‌కోట్‌లో రివర్స్ స్వింగ్ కీలక పాత్ర పోషిస్తుందన్నాడు. జస్ప్రీత్ బుమ్రా, ఇంగ్లండ్ మిడిల్ ఆర్డర్ మధ్య హోరాహోరీ సమరం జరగబోతోందని ఇంగ్లీష్ మాజీ ఆటగాడు ఒవైస్ షా పేర్కొన్నాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో మూడో మ్యాచ్‌కు భారత్, ఇంగ్లండ్ సిద్ధమయ్యాయి. కీలకమైన మూడో టెస్టుకు ఇరు జట్లు వ్యూహ, ప్రతి వ్యూహాలతో పోటీకి దిగుతున్నాయి. సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా గురువారం నుంచి మూడో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. జియో సినిమాతో జహీర్ ఖాన్ మాట్లాడుతూ 'హైదరాబాద్, వైజాగ్‌లో ఉన్న పిచ్‌ల మాదిరిగానే రాజ్‌కోట్ పిచ్ ఉంటుందని నేను ఆశిస్తున్నా. ఇలాంటి పిచ్‌పై తొలి రెండు రోజులు బ్యాటుకు, బంతికీ మధ్య మంచి పోటీని మనం చూడొచ్చు. అయితే మూడో రోజు స్పిన్ తిరుగుతుంది. కొంత రివర్స్ స్వింగూ అవుతుంది. నాలుగు, ఐదు రోజుల్లో స్పిన్నర్లు ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తారు. ప్రేక్షకులు ఈ టెస్టును ఎంతో ఆస్వాదిస్తారు' అని అన్నాడు.జహీర్ ఖాన్ వ్యాఖ్యలతో మాజీ ఇంగ్లండ్ బ్యాటర్ ఒవైస్ షా ఏకీభవించాడు.

prajamantalau daily pages (16-02-24)F_times of varha main (13-2).qxd 2/16/2024 5:43 AM Page 6



# ఆర్థికమంత్రి చాలా తెలివిగా వ్యవహరిస్తున్నారు

- బడ్జెట్‌ను కూడా చాలా తెలివిగా ప్రవేశపెట్టారు
- అమలుకు నోచుకోలేని హామీలిచ్చారు
- ఆ విషయం భట్టికి కూడా తెలుసు
- కాంగ్రెస్ హామీలకు దేశ బడ్జెట్ కూడా సరిపోదు
- బడ్జెట్‌పై బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి విమర్శలు





**హైదరాబాద్:** తెలంగాణ ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క చాలా తెలివిగా వ్యవహరిస్తున్నరని.. అందుకే బడ్జెట్‌ను కూడా చాలా తెలివిగా ప్రవేశపెట్టారని బీజేపీ ఫ్లోర్ లీడర్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడారు. అమలుకు నోచుకోలేని హామీలిచ్చారని భట్టికి కూడా తెలుసు అని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు రాష్ట్ర బడ్జెట్ కాదు కదా.. దేశ బడ్జెట్ కూడా సరిపోదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హామీలు నెరవేరాలంటే ఏడాదికి లక్ష యాభై వేల కోట్లు కావాలన్నారు. ఏటా మహాలక్ష్మి పథకానికి 17 వేల కోట్లు కావాలని.. కానీ బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కువగా ఉన్నాయని.. బడ్జెట్లో కేటాయించిన నిధులు మాత్రం నిల్‌గా ఉన్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో కట్టే ఇండ్లకు ఇందిరమ్మ పేరు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని.. ఆవాస్ యోజన కింద నిర్మించే ఇళ్లకు ఇందిరమ్మ పేరే కాకుండా వాజ్‌పేయ్ పేరు కూడా పెట్టాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారో ప్రజలకు చెప్పాలని కోరారు. ఆర్థికంగా రాష్ట్ర%శీ% నిర్వీర్యం అయ్యిందని చెబుతున్నారు.. మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీలకు నిధులను ఎక్కడి నుంచి సమకూరుస్తారో చెప్పాలని నిలదీశారు. మీరు కూడా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తారా%ౌ%? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు.

# “ఊరు పేరు భైరవకోన”రిలీజ్ కి తొలగిన అడ్డంకులు




సందీప్ కిషన్ హీరోగా వీఐ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన “ఊరు పేరు భైరవకోన” సినిమా విడుదలను నిలుపుదల చేయాలని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో విశాఖపట్నంకు చెందిన ప్రముఖ ఫిలిం డిస్ట్రిబ్యూటర్ బత్తుల సత్యనారాయణ (వైజాగ్ సతీష్) కేసు వేసిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్, ఎ.కె.ఎంటర్ టైన్మెంట్స్ అధినేతలు, ప్రముఖ నిర్మాతలు అనిల్ సుంకర, గరికపాటి కృష్ణ కిషోర్ తనను నమ్మించి మోసం చేశారని బత్తుల సత్యనారాయణ (సతీష్, వైజాగ్ ) అందులో పేర్కొన్నారు. ఆ మధ్య వచ్చిన “ఏజెంట్ సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులు మూడు రాష్ట్రాలు అయిన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటకలకు ఐదు సంవత్సరాల పాటు తనకు చెందిన గాయత్రి దేవి ఫిలిమ్స్ కు అందజేస్తామని అగ్రిమెంట్ నాకు రాసిచ్చి, తన వద్ద నుంచి 30 కోట్ల రూపాయలు తీసుకుని, అగ్రిమెంట్ ప్రకారం హక్కులు ఇవ్వకుండా వారు మోసగించారని పేర్కొన్నారు. మూడు రాష్ట్రాలకు కాకుండా కేవలం విశాఖపట్నం జిల్లా వరకు మాత్రమే హక్కులు ఇచ్చారని, ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో తదుపరి సినిమా విడుదలకు ముందు నా డబ్బులు చెల్లిస్తామని, లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ ఇచ్చి కూడా వారు సమాధానం చెప్పడం లేదని అన్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో నేను న్యాయం కోసం కోర్టుకు ఎక్కానని చెప్పారు. తన డబ్బులు ఇచ్చేంతవరకు సినిమా విడుదల కాకుండా స్టే విధించాలని కోరుతూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో కేసు వేసిన నేపథ్యంలో గురువారం వాదనలు జరిగాయి. ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు న్యాయమూర్తి సినిమా మీద స్టే విధించే కేసును ఏప్రిల్ 12కి వేశారు. దీంతో ఇప్పటివరకు సినిమాకు ఉన్న అడ్డంకులు తొలగినట్టు అయింది.

## ఓటీటీలోకి వచ్చేసిన షారుఖ్ ఖాన్ ‘డంకీ’




పఠాన్, జవాన్ వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ నటించిన సినిమా ‘డంకీ’. రాజ్‌కుమార్ హిరానీ తెరకెక్కించిన ఈ చిత్రం తాప్సీ పొన్ను హీరోయిన్‌గా నటించగా.. విక్కీ కౌశల్, బొమన్ ఇరానీ ప్రధాన పాత్రల్లో నటించారు. గతేడాదిలో ప్రభాస్ ‘సలార్’కు పోటీగా డిసెంబర్ 21న డంకీ విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన డంకీ బాక్సాఫీస్ వద్ద పర్వాలేదు అనిపించినా.. పఠాన్, జవాన్ చిత్రాల రేంజ్‌లో మెప్పించలేక పోయింది. రూ. 470 కోట్ల కలెక్షన్స్ వద్ద డంకీ ఆగిపోయింది. అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఈ చిత్రం సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. డంకీ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. నిజానికి ఈ సినిమా జనవరిలోనే ఓటీటీలోకి రావాల్సి ఉంది. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ఎలాంటి ముందుస్తు ప్రకటన లేకుండానే.. నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి తెచ్చింది. గురువారం (ఫిబ్రవరి 15) అర్ధరాత్రి నుంచి డంకీ సినిమా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చేసింది. స్ట్రీమింగ్‌కు వచ్చిన కొద్ది గంటల్లోనే నెట్‌ఫ్లిక్స్‌లో ట్రెండింగ్ మూవీస్ లిస్ట్‌లో ఈ సినిమా చేరడం విశేషం.నెట్‌ఫ్లిక్స్‌లో టాలీవుడ్ సినిమాలు సలార్, గుంటూరు కారం, హాయ్ నాన్న టాప్ టెన్‌లో కొనసాగుతున్నాయి. ఇప్పుడు డంకీ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో ఎలాంటి సంచలనాలు క్రియేట్ చేస్తుందో చూడాలి. డంకీ సినిమా ప్రపంచవ్యాప్తంగా కేవలం హిందీలోనే విడుదల అయింది. ఇప్పుడు కూడా హిందీలోనే స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చేసింది. అయితే ఇంగ్లిష్ సబ్ టైటిల్స్‌తో ఆడియెన్స్ చూడొచ్చు.

## ఓటీటీ లోకి రాబోతున్న ఎమోషనల్ లవ్ స్టోరీ



మణికందన్, శ్రీ గౌరిప్రియ హీరోహీరోయిన్లుగా నటించిన లేటెస్ట్ మూవీ ట్రూ లవర్..ఈ చిత్రానికి ప్రభురామ్ వ్యాస్ దర్శకత్వం వహించాడు. తమిళంలో లవర్ పేరుతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మూవీని తెలుగులో ట్రూ లవర్‌గా డైరెక్టర్ మారుతి మరియు బేబీ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్ కలిసి రిలీజ్ చేశారు.యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ ఈ మూవీని తెరకెక్కించాడు. కాలేజీ రోజుల నుంచి అరుణ్ (మణికందన్), దివ్య (శ్రీగౌరిప్రియ) ప్రేమించుకుంటారు. ప్రతి విషయంలో దివ్యను అనుమానిస్తుంటాడు అరుణ్. ఆమె మరొకరితో క్లోజ్‌గా మాట్లాడినా అస్సలు సహించలేడు. అరుణ్ ప్రవర్తనకు విసిగిపోయిన దివ్య అతడికి బ్రేకప్ చెప్పాలని ఎన్నో సార్లు అనుకుంటుంది. దివ్య తన ఫ్రెండ్స్‌తో కలిసి వెళ్లిన ఓ టూర్‌కు ఆమె వెంట అరుణ్ కూడా వెళతాడు..అక్కడ ఏం జరిగింది..అరుణ్‌లో మార్పు వచ్చిందా..దివ్య ప్రేమను అర్థం చేసుకున్నాడా.. అన్నదే ఈ మూవీ కథ. అపనమ్మకం మరియు అభద్రతా భావంతో కూడిన ఏ ప్రేమ నిలబడదనే పాయింట్‌తో దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ ఈ సినిమాను తెరకెక్కించాడు. ట్రైలర్ మరియు టీజర్స్‌తో ఈ మూవీ తెలుగు ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ కలిగించింది. కానీ కథలో కొత్తదనం లేకపోవడంతో బాక్సాఫీస్ వద్ద పెద్దగా సందడి చేయలేకపోయింది. తమిళంలో మాత్రం డీసెంట్ కలెక్షన్స్ రాబడుతోంది.తమిళంలో లవర్ మూవీ రజనీకాంత్ లాల్ సలామ్ కలెక్షన్స్‌ను బీట్ చేసింది. ఆరు రోజుల్లో ఈ మూవీ పది కోట్ల వరకు గ్రాస్, నాలుగున్నర కోట్ల షేర్‌ను రాబట్టినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం.. ట్రూ లవర్‌లో నటించిన శ్రీ గౌరిప్రియ తెలుగు అమ్మాయి కావడం విశేషం. ఈ భామ వైజయంతీ మూవీస్‌లో వచ్చిన ‘మెయిల్ ‘మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది . ఇటీవలే ఈ భామ మ్యాడ్ మూవీ తో తెలుగులో పెద్ద హిట్ అందుకున్నది. ఇదిలా ఉంటే ట్రూ లవర్ మూవీ థియేటర్లలో రిలీజైన నెల రోజుల్లోనే ఓటీటీలోకి రాబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా తమిళం మరియు తెలుగు స్ట్రీమింగ్ రైట్స్‌ను డిస్నీ ప్లస్ హాట్ స్టార్ దక్కించుకున్నట్లు సమాచారం.ఎమోషనల్ లవ్ స్టోరీ గా రూపొందిన ట్రూ లవర్ మూవీ మార్చి 8 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు సమాచారం.. మార్చి ఫస్ట్ వీక్‌లో ఓటీటీ రిలీజ్ డేట్‌కు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానున్నట్లు తెలుస్తుంది.

## రీమేక్ ల తీరుపై చర్చ

సౌత్‌లో సూపర్ హిట్ అయిన లను నార్త్‌లో రీమేక్ చేయటం అన్నది ఎప్పటి నుంచో జరుగుతున్నదే. అయితే ఆ రీమేక్ చేస్తున్న తీరు మీదే ఇప్పుడు చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఇక్కడ ఎమోషనల్ డ్రామాలుగా తెరకెక్కిన లను హిందీలో యాక్షన్ లుగా మార్చి సోల్‌ను దెబ్బ కొడుతున్నారన్న కంప్లయింట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా రిలీజ్‌కు రెడీ అవుతున్న మూవీ విషయంలోనూ ఇదే జరుగుతోంది. విజయ్ హీరోగా తమిళ్‌లో సూపర్ హిట్ అయిన మూవీ తెరి యాక్షన్ డ్రామానే అయినా ఈ లో తండ్రీ కూతుళ్ల రిలేషన్, లవ్ స్టోరి హైలెట్ అయ్యాయి. ఇప్పుడు ఈ ను హిందీలో బేబీ జాన్ పేరుతో రీమేక్ చేస్తున్నారు. ఈ లో బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అంటూ ప్రమోట్ చేస్తున్నారు మేకర్స్.కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ ఖైదీ. తెలుగు, తమిళ భాషల్లో సూపర్ హిట్ అయిన ఈ ను హిందీలో భోళా పేరుతో రీమేక్ చేశారు. బాలీవుడ్ సీనియర్ స్టార్ అజయ్ దేవగన్ స్వయంగా నటించి దర్శకత్వం వహించిన ఈ మూవీ విషయంలో కూడా యాక్షన్ మెయిన్‌గా హైలెట్ అయ్యింది. భోళాలో ఎమోషన్స్ కన్నా యాక్షన్ పార్ట్‌కే ఎక్కువగా ఇంపార్టెన్స్ ఇచ్చారు మేకర్స్. ఒరిజనల్ వర్షన్‌లో రెండు, మూడు సాలిడ్ యాక్షన్ సీన్స్ మాత్రమే ఉన్నాయి. మిగతా అంతా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఎమోషనల్ డ్రైవ్‌లా సాగుతుంది. కానీ ఖైదీ నార్త్ వర్షన్‌ను పూర్తిగా మార్చేశారు మేకర్స్. విజువల్స్ పరంగా భోళా గ్రాండ్‌గా అనిపించినా... ఖైదీలా మనసును తాకలేదన్న కామెంట్స్ వినిపించాయి. గతంలోనూ కొన్ని సౌత్ లను ఇలాగే యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌గా మార్చేశారు నార్త్ మేకర్స్. ముఖ్యంగా టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన సౌత్ రీమేక్స్ విషయంలో ఇలాంటి మార్పులు ఎక్కువగా జరుగుతున్నాయి. సౌత్‌లో సూపర్ హిట్ అయిన వర్షం, క్షణం, తడాకా లను హిందీలో రీమేక్ చేసిన టైగర్.. ఆ ల్లో కథ మొత్తాన్ని పక్కన పెట్టేసి యాక్షన్ సీన్స్‌తో నింపేశారు. ఇప్పుడు బేబీ జాన్ విషయంలోనూ అదే జరుగుతుండటంతో ఈ రిజల్ట్ విషయంలో అనుమానాలు కలుగుతున్నాయి.

## ఫీమేల్ ఓరియంటెడ్ లకూ సీక్వెల్స్ సిద్ధం

ఇండస్ట్రీలో వంద కోట్ల స్టామినా మేల్ ఓరియంటెడ్ కమర్షియల్ లకే ఉంటుందా? అంటే, వెంటనే యస్ అనే మాట వినిపిస్తుంది. స్టోరీలో సత్తా ఉంటే, ఫీమేల్ ఓరియంటెడ్ లూ ఆ రేంజ్‌లో కలెక్ట్ చేయొచ్చని అంటున్నారు ట్రేడ్ పండిట్స్. కథల మీదా, కమర్షియల్ సక్సెస్ మీద, ప్రేక్షకాదరణ మీదా ఉన్న నమ్మకంతోనే ఫీమేల్ ఓరియంటెడ్ లకూ సీక్వెల్స్ సిద్ధం చేయడానికి మేకర్స్ ముందుకొస్తున్నారన్నది వారి మాట. భామా కలాపం చూసిన వారందరూ ఎక్సలెంట్ రైటింగ్ అని మెచ్చుకున్నారు. ప్రియమణికి టైలర్ మేడ్ కేరక్టర్ అన్నారు. అందుకే ఆహా ఓటీటీలో అద్భుతమైన సక్సెస్ అందుకుంది భామా కలాపం. ఆ కు వచ్చిన స్పందన చూసిన మేకర్స్ వెంటనే సీక్వెల్ మీద ఫోకస్ చేశారు. బామా కలాపం2 ఇప్పుడు ట్రెండింగ్ టాపిక్. ప్రమోషనల్ కంటెంట్‌లో ప్రతి డైలాగూ ఎంటర్‌టైనింగ్‌గా ఉంది... ఆహాలో ఈ నెల 16న విడుదల కానుంది బామా కలాపం2. అంజలి హీరోయిన్‌గా నటించిన గీతాంజలి. హారర్ జోనర్‌లో ఈ అప్పట్లో పెద్ద విజయాన్ని అందుకుంది. ఇప్పుడు అదే జోనర్‌ని కంటిన్యూ చేస్తూ ఆమె నటిస్తున్న గీతాంజలి మళ్లీ వచ్చింది. ఈ సారి ఈ కథలో ఇంకేం ఎలిమెంట్స్ ని పొందుపరుస్తారోననే ఆసక్తి ఈ జోనర్ లవర్స్ లో బాగానే కనిపిస్తోంది. ఈ మధ్య రీఎంట్రీలో మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో మంచి హిట్ అందుకున్నారు అనుష్క. ఆమె నటించిన భాగమతికి సీక్వెల్ చేస్తామని ఆల్రెడీ ప్రకటించారు మేకర్స్. ప్రస్తుతం ఓ మలయాళ షూటింగ్‌లో ఉన్నారు అనుష్క శెట్టి. అది పూర్తికాగానే భాగమతి ప్రాజెక్టులో ఇన్వాల్వ్ అవుతారన్నది ఫిల్మ్ నగర్ న్యూస్. ఇటు సమంత కూడా ఫ్యామిలీమేన్3కి ప్రిపేర్ అవుతున్నారు. వెబ్ సీరీస్ పరంగానే కాదు, పరంగానూ ఆమె ఖాతాలో ఓ సీక్వెల్ ఉంది. మయోసైటిస్ సోకడానికి ముందు ఆమె నటించిన యశోద. ఈ కు సీక్వెల్ చేసే ఆలోచనలున్నాయని గతంలో మేకర్స్ హింట్ ఇచ్చారు. ఇప్పుడు సమంత కమ్‌బ్యాక్ టైమ్‌లో ఆ ప్రాజెక్టు మీద కూడా హోప్స్ పెంచుకుంటున్నారు సామ్ ఫ్యాన్స్.

## శివకార్తికేయన్-ఏఆర్ మురుగదాస్ సినిమా షూటింగ్ ప్రారంభం

కొలీవుడ్ లో లెజెండరీ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శివకార్తికేయన్ తదుపరి చిత్రం షూటింగ్ పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. శ్రీ లక్ష్మి మూవీస్ నిర్మించిన అత్యంత భారీ అంచనాల చిత్రం, తారాగణం మరియు సిబ్బంది సమక్షంలో నిన్న లాంఛనంగా పూజా కార్యక్రమంగా ప్రారంభించబడింది.. ఈ ఉదయం సినిమా షూటింగ్ పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది..తమిళ చిత్ర పరిశ్రమలో అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించినందుకు పేరుగాంచిన మురుగదాస్ దర్శకత్వం వహించిన టాప్ లీగ్ నటుడు శివకార్తికేయన్ నటించిన రాబోయే యాక్షన్ చిత్రం గురించిన వార్తలను విన్న అభిమానులు థ్రిల్ అయ్యారు.

## జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో హిందువుల పూజలపై తీర్పు రిజర్వు

**అలహాబాద్:** జ్ఞానవాపి మసీదు వివాదంలో అలహాబాద్ హైకోర్టు తన తీర్పు రిజర్వ్ చేసింది. ఇటీవల జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో సెల్లార్‌లో హిందువులు పూజలు చేసుకునేందుకు వారణాసి జిల్లా కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే, వారణాసి కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ అంజుమన్ ఇంతేజామియా మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ని ఈ రోజు జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ విచారించారు. కోర్టు తన ఉత్తర్వులను రిజర్వ్ చేశారని కమిటీ తరుపున వాదిస్తున్న ఎస్ఎఫ్ఏ నఖ్వీ తెలిపారు. కేసు విచారణ పూర్తైందని, కోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసిందని నఖ్వీ వెల్లడించారు. వారణాసి జిల్లా కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ని విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో అంజుమన్ ఇంతేజామియా మసీదు కమిటీ ఫిబ్రవరి 2న హైకోర్టును ఆశ్రయించింది. అంతకుముందు జనవరి 31న మసీదు ప్రాంగణంలోని సెల్లార్‌లో పూజలు నిర్వహించుకోవచ్చని వారణాసి కోర్టు తీర్పు ఇచ్చింది.దీనికి ముందు, జ్ఞానవాపి మసీదు పూర్తిగా సర్వే చేసి రిపోర్టు ఇవ్వాలని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఏఎస్ఐ)ని వారణాసి కోర్టు కోరింది. ఏఎస్ఐ పరిశోధనలో మసీదుకు పూర్వం అక్కడ పెద్ద ఆలయం ఉండేదని తేలింది. మసీదు లోపలి భాగాల్లో హిందూ దేవీదేవతలకు సంబంధించిన గుర్తులు, తెలుగు, కన్నడ భాషలకు చెందిన పలు శాసనాలు లభించినట్లు ఏఎస్ఐ తన నివేదికలో పేర్కొంది. ముందుగా ఉన్న ఆలయ నిర్మాణాలను మసీదు నిర్మాణానికి వాడారని, మొత్తం 34 శాసనాలు దొరికాయని, వాటిలో జనార్దన, రుద్ర, ఉమేశ్వర పేర్లు కనిపించాయని హిందూ పక్షం న్యాయవాది విష్ణుశంకర్ జైన్ ఏఎస్ఐ నివేదికను ఉటంకిస్తూ వెల్లడించారు.

## లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతోన్న ఈసి

### 3.40 లక్షల మంది కేంద్ర బలగాల మోహరింపు!




లోక్‌సభ ఎన్నికలు ముంచుకోస్తున్నాయి. మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కూడా అంతా సిద్ధమవుతోంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగబోతున్నాయి. దీంతో ఈ ఎన్నికలన్నింటికి కలిపి 3.40 లక్షల మంది సెంట్రల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్స్(సీఏపీఎఫ్) బలగాలను మోహరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కలిపి 3400 కంపెనీలు(3.40 లక్షల సిబ్బంది) పారామిలిటరీ విభాగాలను మోహరించాలని కోరుతూ ఎన్నికల సంఘం పంపిన ప్రతిపాదనను పరిగణలోకి తీసుకున్న కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సీఏపీఎఫ్‌ని మోహరించాలని నిర్ణయించుకుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా చూసేందుకు కసరత్తు జరుగుతోంది.ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ కోసం గరిష్టంగా 920 %జూ్రాభీ% కంపెనీలను కోరింది, జమ్మూ మరియు కాశ్మీర్‌లో 635 కంపెనీలు కావాలని ఈసీ కోరింది. ఛత్తీస్‌గఢ్ లో 360, బీహార్‌కి 295, యూపీకి 252 కంపెనీల బలగాలను కోరగా.. ఏపీ, పంజాబ్, జారండ్ రాష్ట్రాలకు ఒక్కొక్కటికి 250 కంపెనీలు, గుజరాత్, మణిపూర్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో ఒక్కొక్కటికి 200 కంపెనీలు, ఒడిశాకు 175, అస్సాం, తెలంగానలకు 160 కంపెనీల చొప్పున, మహారాష్ట్రలో 150బీ మధ్యప్రదేశ్‌లో 113బీ త్రిపురలో 100బీ హర్యానాలో 95బీ అరుణాచల్ ప్రదేశ్‌లో 75బీ కర్ణాటక, ఉత్తరాఖండ్ మరియు ఢిల్లీలో ఒక్కొక్కరు 70బీ కేరళలో 66బీ లద్దాఖ్‌లో 57బీ హిమాచల్ ప్రదేశ్‌లో 55బీ నాగాలాండ్‌లో 48బీ మేఘాలయలో 45బీ సిక్కింలో 17బీ మిజోరంలో 15బీ దాద్రా మరియు నగర్ హవేలీలో 14బీ గోవాలో 12బీ చండీగఢ్‌లో 11బీ పుదుచ్చేరిలో 10బీ అండమాన్ మరియు నికోబార్‌లో ఐదు, లక్షద్వీప్‌కి మూడు కంపెనీలు కావాలని ఎన్నికల సంఘం కోరింది. లోక్‌సభలోని 543 స్థానాలకు ఏప్రిల్-మేలో ఎన్నికలు జరగనున్నాయి.

## అజిత్ పవార్‌దే నిజమైన ఎన్సీపీ

### శరద్ పవార్‌కి షాక్ ఇచ్చిన మహారాష్ట్ర స్పీకర్

**మహారాష్ట్ర:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) పార్టీ వివాదంలో మరోసారి శరద్ పవార్‌కి షాక్ తగిలింది. నిజమైన ఎన్సీపీ అజిత్ పవార్‌దే అని మహారాష్ట్ర స్పీకర్ స్పష్టం చేశారు. అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేది లేదని స్పీకర్ రాహుల్ నార్వేకర్ తేల్చి చెప్పాడు. అజిత్ పవార్ వర్గానికి 41 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని, శరద్ పవార్ వర్గానికి 12 మంది ఎమ్మెల్యేల వర్గం ఉందని ఆయన చెప్పారు. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీనే నిజమైందని, అజిత్ పవార్‌కి 41 మంది ఎమ్మెల్యేల మద్దతుతో శాసన సభలో మెజారిటీ ఉందని, దీంట్లో వివాదం ఏమీ లేదు” అని స్పీకర్ నార్వేకర్ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీలో శరద్, అజిత్ పవార్లకు కలిపి 53 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఈ విషయంలో నిజమైన ఎన్సీపీ అజిత్ పవార్‌దే అని చెప్పింది. 2023లో ఎన్సీపీలో అజిత్ పవార్ చీలిక తీసుకువచ్చారు. మెజారిటీ ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా నిలిచారు. ప్రస్తుతం అజిత్ పవార్ వర్గం మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరింది. ప్రస్తుతం బీజేపీ-శివసేన(ఏక్‌నాథ్ షిండే)- ఎన్సీపీ(అజిత్ పవార్) కలిసి ప్రభుత్వంలో ఉన్నారు.

## ఉత్తరాది బాక్సాఫీస్ పై తెలుగు చిత్రాల దండయాత్ర




చిన్న గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్, జాతీయ స్థాయిలో సంచలనాలు నమోదు చేస్తోంది. పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న టాప్ హీరోలు స్థాయిలో రేర్ రికార్డ్‌ను సెట్ చేసింది ఈ . దీంతో గతంలో ఇలాంటి రికార్డ్ క్రియేట్ చేసిన ల గురించి మాట్లాడుకుంటున్నారు ఫ్యాన్స్. సంక్రాంతి బరిలో బిగ్ కాంపిటీషన్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్. మా కు లాంగ్ రన్ ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ముందు నుంచే చెప్పారు. చిన్న గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్, జాతీయ స్థాయిలో సంచలనాలు నమోదు చేస్తోంది. పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న టాప్ హీరోలు స్థాయిలో రేర్ రికార్డ్‌ను సెట్ చేసింది ఈ . దీంతో గతంలో ఇలాంటి రికార్డ్ క్రియేట్ చేసిన ల గురించి మాట్లాడుకుంటున్నారు ఫ్యాన్స్. సంక్రాంతి బరిలో బిగ్ కాంపిటీషన్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హనుమాన్. మా కు లాంగ్ రన్ ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ముందు నుంచే చెప్పారు. ఇప్పుడు ఆ మాటలను నిజం చేస్తూ అన్ బిలీవబుల్ రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది ఈ ఫాంటసీ డ్రామా.పాన్ ఇండియా రేంజ్‌లో రిలీజ్ అయిన హనుమాన్ 30 రోజుల్లో 300 కోట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. కేవలం హిందీలోనే 50 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. నార్త్ ఆడియన్స్‌కు కనెక్ట్ అయితే మన లకు ఏ రేంజ్ వసూళ్లు వస్తాయో మరోసారి ప్రూవ్ చేసింది హనుమాన్.బాహుబలి 2తో తెలుగు నార్త్‌లో సంచలనాలు నమోదు చేయటం మొదలైంది. బాహుబలి 2 బాలీవుడ్‌లో 50 కోట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. ఆ తరువాత సాహెూ, సలార్, ఆదిపురుష్ లాంటి లతో ప్రభాస్, నార్త్ బాక్సాఫీస్‌లోనూ బాద్‌షాగా అవతరించారు. ట్రిపులార్ తో మరోసారి బాహుబలి 2 మ్యాజిక్‌ను రిపీట్ చేశారు రాజమౌళి. పుష్పరాజ్‌గా నార్త్ ఆడియన్స్ ముందుకు వచ్చిన అల్లు అర్జున్ కూడా సోలోగా రికార్డ్ వసూళ్లతో సత్తా చాటారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న పుష్ప 2తో అంతకు మించి బిగ్ నెంబర్స్‌ను టార్గెట్ చేస్తున్నారు.

## విరాట్ కోహ్లీకి మద్దతుగా నిలిచిన బీసీసీఐ!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వ్యక్తిగత కారణాలతో ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమైన విషయం తెలిసిందే. కీలక టెస్ట్ సిరీస్, అందులోనూ సుదీర్ఘ సిరీస్ అయినా విరాట్ ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడంతో సోషల్ మీడియాలో ఎన్నో రూమర్స్ వస్తున్నాయి. విరాట్ ఉన్నపళంగా ఇన్ని రోజులు జట్టుకు ఎందుకు దూరమయ్యాడు అనే విషయంపై క్లారిటీ లేదు. అయితే ఇంగ్లండ్ సిరీస్‌కు విరాట్ దూరం కావడాన్ని బీసీసీఐ సమర్థించింది. కోహ్లీ అకారణంగా సెలవులు తీసుకోడని అతడికి మద్దతుగా నిలిచింది. బుధవారం రాజ్‌కోట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సౌరాష్ట్ర క్రికెట్ సంఘం స్టేడియం పేరును బీసీసీఐ మాజీ కార్యదర్శి 'నిరంజన్ షా' మైదానంగా మార్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీసీఐ కార్యదర్శి జై షా.. విరాట్ కోహ్లీ సెలవులు తీసుకోవడంపై స్పందించాడు. 'ఏ ఆటగాడు అయినా 15 ఏళ్ల కెరీర్‌లో వ్యక్తిగత సెలవు తీసుకోకపోతే వాటిని అడిగి వాడుకోవడం అతడి హక్కు. విరాట్ కోహ్లీ కారణం లేకుండా వ్యక్తిగత సెలవులు అస్సలు తీసుకోడు. అతడు ఆ రకం కాదు. మేం మా ఆటగాళ్లను నమ్ముతాం. అన్ని విధాలుగా వారికి అండగా ఉంటాం' అని జై షా చెప్పాడు.రోహిత్ శర్మ వచ్చే టీ20 ప్రపంచకప్‌లో నాయకత్వం వహిస్తాడని బీసీసీఐ కార్యదర్శి జై షా స్పష్టం చేశాడు. దాంతో 2024 టీ20 ప్రపంచకప్‌లో రోహిత్ ఆడుతాడా? లేదా? అన్న ప్రశ్నకు తెరపడింది. అయితే విరాట్ కోహ్లీ పొట్టి టోర్నీలో ఉంటాడా? అనే విషయాన్ని మాత్రం జై షా చెప్పలేదు. విరాట్ గురించి అడగ్గా.. అతడి గురించి తర్వాత మాట్లాడుకుందాం అని సమాధానం చెప్పకుండా దాటవేశాడు. అయితే ఫుల్ ఫామ్ మీదున్న కోహ్లీ టీ20 ప్రపంచకప్ లో కచ్చితంగా ఆడనున్నాడు. ఈ కార్యక్రమంలో జై షాతో పాటుగా బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ పాల్గొన్నారు.

## రెజ్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాపై చర్య తీసుకోల్సిందే



భారత రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పై చర్య తీసుకోవాలని యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ను భారత రెజ్లర్ బజరంగ్ పునియా డిమాండ్ చేశాడు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌కు ఈ మేరకు బహిరంగ లేఖ రాశాడు. ఇటీవల వరల్డ్ రెజ్లింగ్ ఇండియన్ రెజ్లింగ్ అసోసియేషన్ నుంచి నిషేధాన్ని ఎత్తివేసింది. వరల్డ్ రెజ్లింగ్ ఎన్నికలు లేనందున ఇండియన్ అసోసియేషన్‌ను నిరవధికంగా నిషేధించింది. ఇప్పుడు భారత యూనియన్‌పై చర్యలు తీసుకోవాలని బజరంగ్ పునియా డిమాండ్ చేశారు. ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్ పునరుద్ధరణకు సంబంధించి రాస్తున్నట్లు తెలిపాడు. భారత రెజ్లర్ తన లేఖలో, 'ఈ నిర్ణయం భారతీయ రెజ్లింగ్ ఫెడరేషన్ ద్వారా భారతీయ రెజ్లర్లను వేధింపులు, బెదిరింపుల పరిధిలోకి తెచ్చింది. అదే ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్‌ను యువజన మంత్రిత్వ శాఖ నిషేధించిందని మీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం. 2023 డిసెంబర్ 27న స్పోర్ట్స్ బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజులకే తీవ్ర ఆరోపణల కారణంగా సస్పెండ్ చేశారు అంటూ రాసుకొచ్చాడు. అదే విధంగా భారత రెజ్లర్ తాను చెప్పదలుచుకున్న మొత్తం విషయాన్ని తన లేఖలో సమర్పించాడు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ మంగళవారం (ఫిబ్రవరి 13) ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్ నుంచి నిషేధాన్ని ఎత్తివేసిన సంగతి తెలిసిందే. వరల్డ్ రెజ్లింగ్ ఆగస్ట్ 23, 2023న ఇండియన్ అసోసియేషన్ సభ్యత్వాన్ని నిరవధికంగా రద్దు చేసింది. నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహించకపోవడమే భారత సమాఖ్య సభ్యత్వం రద్దుకు కారణమైంది. ఇండియన్ యూనియన్ ఎన్నికలకు 6 నెలలుగా సిద్ధమైంది.యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఫిబ్రవరి 9న ఒక సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో అందరినీ పరిగణనలోకి తీసుకుని, ఇండియన్ రెజ్లింగ్ అసోసియేషన్ నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని నిర్ణయించారు. అంతే కాకుండా రెజ్లర్లను ఎలాంటి అభిమానం లేకుండా అన్ని విధాలుగా టోర్నీలో పాల్గొనేలా చేస్తామని యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌కు ఇండియన్ ఫెడరేషన్ లిఖితపూర్వక హామీ ఇస్తుందని కూడా తెలిపారు.

## గాల్లోకి దూకి ఒంటి చేత్తో క్యాచ్ పట్టేశాడు



హామిల్టన్ వేదికగా న్యూజిలాండ్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండో టెస్టు జరుగుతోంది. ఈ టెస్టులో మూడో రోజైన గురువారం, న్యూజిలాండ్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ కీగన్ పీటర్సన్ ఇచ్చిన అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఫిలిప్స్ ఈ మిడ్ ఎయిర్ క్యాచ్ కారణంగా, ఐదో వికెట్‌కు పీటర్సన్, డేవిడ్ బెడింగ్‌హామ్ మధ్య 98 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 60వ ఓవర్‌లో ఈ అద్భుతమైన క్యాచ్ లభించింది. కివీస్ ఫాస్ట్ బౌలర్ మాట్ హెన్రీ ఆఫ్ స్టంప్ వెలుపల లెంగ్త్ బాల్ బౌలింగ్ చేశాడు. కీగన్ పీటర్సన్ ఈ బంతిని కట్ చేశాడు. కానీ, బంతిని కిందకు దించలేకపోయాడు. బంతి నేరుగా లేన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న గ్లెన్ ఫిప్స్ వైపు రాకెట్ వేగంతో వెళ్లింది. కొద్ది క్షణాల్లోనే ఫిలిప్స్ గోల్ కీపర్ లాగా గాలిలోకి దూకి ఒంటి చేత్తో క్యాచ్ పట్టాడు. ఫిలిప్స్ మొదటి ఇన్నింగ్స్‌లో కూడా ఫార్చ్యూన్ మిడ్-ఎయిర్ క్యాచ్‌ను తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ఇప్పటి వరకు 4 క్యాచ్‌లు అందుకున్నాడు.మ్యాచ్ గురించి చెప్పాలంటే.. రెండో ఇన్నింగ్స్‌లో డేవిడ్ బెడింగ్‌హామ్ సెంచరీ కారణంగా హామిల్టన్ టెస్టులో దక్షిణాఫ్రికా జట్టు న్యూజిలాండ్‌కు 267 పరుగుల లక్ష్యాన్ని అందించింది. బెడింగ్‌హామ్ 110 పరుగుల ఇన్నింగ్స్ కారణంగా, దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 235 పరుగులు చేసి, మొదటి ఇన్నింగ్స్‌లో 31 పరుగుల ఆధిక్యం ఆధారంగా ఆతిథ్య దేశానికి 267 పరుగుల లక్ష్యాన్ని అందించింది. 267 పరుగుల లక్ష్యంతో బరిటోకి దిగిన న్యూజిలాండ్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 13.5 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 40 పరుగులు చేసింది. టామ్ లాథమ్ 21 పరుగులతో నాటౌట్ గా వెనుదిరిగాడు. 17 పరుగుల వద్ద డెవాన్ కాన్వే అవుటయ్యాడు. అతని వికెట్ పడిన వెంటనే, అంపైర్ మూడవ రోజు ఆటను ముగించాలని నిర్ణయించుకున్నాడు.

# రోహిత్ శర్మ అద్భుతమైన బ్యాటింగ్

ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ సెంచరీ సాధించి ప్రత్యేక రికార్డు సృష్టించాడు. ఈ దశలో జాగ్రత్తగా బ్యాటింగ్ చేస్తూ క్రీజులో నిలిచిన రోహిత్ శర్మ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. తొలి షాక్ నుంచి జట్టును గట్టెక్కించే బాధ్యత తీసుకున్న రోహిత్ శర్మ.. రవీంద్ర జడేజాతో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. రాజ్‌కోట్‌లో ఇంగ్లండ్‌పై రోహిత్ శర్మ సెంచరీ మాత్రమే కాదు.. సౌరవ్ గంగూలీని కూడా వదిలేశాడు. రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా క్రికెట్ స్టేడియంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న 3వ టెస్టు మ్యాచ్‌లో రోహిత్ శర్మ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియాకు శుభారంభం లభించలేదు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (10) తొందరగానే ఔట్ కాగా, శుభమన్ గిల్ (0) వికెట్ కోల్పోయాడు. రజత్ పాటీదార్ (5) వచ్చినంత త్వరగానే పెవిలియన్ చేరాడు. ఈ దశలో జాగ్రత్తగా బ్యాటింగ్ చేస్తూ క్రీజులో నిలిచిన రోహిత్ శర్మ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. తొలి షాక్ నుంచి జట్టును గట్టెక్కించే బాధ్యత తీసుకున్న రోహిత్ శర్మ.. రవీంద్ర జడేజాతో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. రాజ్‌కోట్‌లో ఇంగ్లండ్‌పై రోహిత్ శర్మ సెంచరీ మాత్రమే కాదు.. సౌరవ్ గంగూలీని కూడా వదిలేశాడు. రాజ్‌కోట్ సెంచరీ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో భారతీయుడిగా రోహిత్ శర్మ నిలిచాడు.ఈ విషయంలో సౌరవ్ గంగూలీని 5వ స్థానానికి నెట్టాడు. ఇప్పుడు ఈ జాబితాలో రోహిత్ కంటే ముందు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రాహుల్ ద్రవిడ్ మాత్రమే ఉన్నారు. టీమిండియా తరపున 485 ఇన్నింగ్స్‌లు ఆడిన సౌరవ్ గంగూలీ మొత్తం



18433 పరుగులు చేశాడు. ఇందులో 38 సెంచరీలు, 106 అర్ధశతకాలు సాధించాడు.ఇప్పుడు రోహిత్ శర్మ తన 494వ ఇన్నింగ్స్ ద్వారా 18587o పరుగులు సాధించాడు. తద్వారా భారతదేశం తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన 4వ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.ఈ జాబితాలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. సచిన్ భారత్ తరపున 782 ఇన్నింగ్స్‌లు ఆడి 100 సెంచరీలు, 164 అర్ధసెంచరీలతో మొత్తం 34357 పరుగులు చేశాడు. దీంతో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు.

# అరుదైన రికార్డు నెలకొల్పిన సర్ఫరాజ్ ఖాన్

దేశవాళీ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ ఎట్టకేలకు భారత్ తరపున అరంగేట్రం చేశాడు. రాజ్‌కోట్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు తుది జట్టులో సర్ఫరాజ్ చోటు దక్కించుకున్నాడు. టీమిండియా స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే చేతుల మీదగా అతడు టెస్టు క్యాప్‌ను అందుకున్నాడు. దాంతో సర్ఫరాజ్ అరుదైన రికార్డు నెలకొల్పాడు. భారత్ తరపున అరంగేట్రం చేసే సమయానికి.. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక బ్యాటింగ్ సగటు ఉన్న ఆరో భారత బ్యాటర్‌గా నిలిచాడు.భారత్ తరపున అరంగేట్రం చేసే సమయానికి ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో వినోద్ కాంబ్లీ అత్యధిక బ్యాటింగ్ సగటును కలిగి ఉన్నాడు. కాంబ్లీ జాతీయ జట్టులోకి అడుగుపెట్టే ముందు 27 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 88.37 సగటుతో పరుగులు చేశాడు. సర్ఫరాజ్ ఖాన్ 45 మ్యాచ్‌ల్లో 69.85 సగటుతో రన్స్ చేశాడు. ఈ క్రమంలో శుబ్‌మన్ గిల్‌ను అధిగమించి.. సచిన్ టెండుల్కర్ తర్వాతి స్థానాన్ని ఆక్రమించాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇప్పటివరకు 45 మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్.. 3,912 పరుగులు చేశాడు. ఇందులో 14 సెంచరీలు, 11 అర్ధ శతకాలు ఉన్నాయి.రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో సర్ఫరాజ్ ఖాన్ ఇంకా బ్యాటింగ్‌కు రాలేదు. సర్ఫరాజ్ అయిదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగాల్సి ఉంది. 33 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయిన భారత్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఒత్తిడిలో సర్ఫరాజ్‌ను బ్యాటింగ్‌కు పంపొద్దని భావించిన టీమ్ మేనేజ్మెంట్.. రవీంద్ర జడేజాను ఆ స్థానంలో దించింది. ఇది భారత జట్టుకు కలిసొచ్చింది. రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా కలిసి ఇప్పటివరకు 75 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అత్యధిక బ్యాటింగ్ సగటు ఉన్న బ్యాటర్లు:

- వినోద్ కాంబ్లీ - 88.37 (27 మ్యాచ్‌లు)
- ప్రవీణ్ ఆమ్రే - 81.23 (23 మ్యాచ్‌లు)
- యశస్వి జైస్వాల్ - 80.21 (15 మ్యాచ్‌లు)
- రుషి మోదీ - 71.28 (38 మ్యాచ్‌లు)
- సచిన్ టెండుల్కర్ - 70.18 (9 మ్యాచ్‌లు)
- సర్ఫరాజ్ ఖాన్ - 69.85 (45 మ్యాచ్‌లు)
- శుబ్‌మన్ గిల్ - 68.78 (23 మ్యాచ్‌లు)



# 29-26 తేడాతో పుణె విజయం



ఫిబ్రవరి 14న, ప్రో కబడ్డీ 10వ సీజన్ (%ళాఖూ% 10) 121వ మ్యాచ్ బెంగాల్ వారియర్స్ వర్సెస్ పుణెరి పల్టాన్ మధ్య జరిగింది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో పుణె 29-26 తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో మొదటి స్థానానికి చేరుకుంది. బెంగాల్ ఇప్పటికీ ఏడో స్థానంలో ఉంది. పుణెరి పల్టాన్ తరపున 10 ఈ మ్యాచ్‌లో, ఆకాష్ షిండే రైడింగ్‌లో సూపర్ 10 స్కోర్ చేశాడు. గరిష్టంగా 10 రైడ్ పాయింట్లు తీసుకున్నాడు. డిఫెన్స్‌లో, అభినేష్ నదరాజన్ గరిష్టంగా 4 ట్యాకిల్ పాయింట్లు సాధించాడు. బెంగాల్ వారియర్స్ తరపున, రైడింగ్‌లో, నితిన్ కుమార్ గరిష్టంగా 5 రైడ్ పాయింట్లు, డిఫెన్స్‌లో శుభమ్ షిండే, వైభవ్ గార్జేలు తలో రెండు ట్యాకిల్ పాయింట్లు సాధించారు. ఏడో సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిచిన బెంగాల్ వారియర్స్‌కు ఈ మ్యాచ్ చాలా ముఖ్యమైనది. అయితే, వారి సొంత లెగ్‌లోని చివరి మ్యాచ్‌లో ఓటమితో పెద్ద దెబ్బ తగిలింది. ఈ ఓటమితో పీకేఎల్ 10కి దూరమయ్యే అంచనాలు భారీగా పెరిగాయి. బెంగాల్ తదుపరి రౌండ్‌కు వెళ్లాలంటే, హర్యానా స్టీలర్స్ అన్ని మ్యాచ్‌లలో భారీ తేడాతో ఓడిపోవాలి. ఈ మ్యాచ్‌లో పుణెరి పల్టన్, కెప్టెన్ అస్లాం ఇనామ్‌దార్, మోహిత్ గోయత్, సంకేత్ సావంత్‌లను ప్రారంభ 7 నుంచి దూరంగా ఉంచడం ద్వారా యువ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చింది. అయితే, జట్టు తన కీలక ఆటగాళ్లను ఏమాత్రం కోల్పోకుండా మ్యాచ్ ప్రారంభం నుంచి తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. బెంగాల్ జట్టు ఆరో నిమిషంలోనే ఆలౌట్ అయింది. ఆలౌట్ అయిన సమయంలో వారియర్స్ బోనస్ ద్వారా మ్యాచ్‌లో మొదటి పాయింట్‌ను పొందిందంటే పూణే ఆధిపత్యాన్ని అంచనా వేయవచ్చు. పల్టాన్ అర్ధభాగంలో తమ ఆధిక్యాన్ని కొనసాగించింది. 20 నిమిషాలు ముగిసే సమయానికి 18-9తో ఆధిక్యంలో ఉంది.రెండవ అర్ధభాగంలో, బెంగాల్ వారియర్స్ పునరాగమనం చేయడానికి ప్రయత్నించింది. పుణెరి పల్టన్‌ను ఒకసారి ఆలౌట్ చేయడం ద్వారా అంతరాన్ని గణనీయంగా తగ్గించింది. అయితే, రెండో అర్ధభాగంలో ఒక్క పాయింట్ కూడా సాధించడంలో వారి డిఫెన్స్ సఫలం కాకపోవడంతో మరోవైపు కెప్టెన్ మణీందర్ సింగ్ రైడింగ్‌లో ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఈ కారణంగా, దగ్గరగా వచ్చినప్పటికీ, బెంగాల్ వారియర్స్ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా పుణెరి పల్టాన్ 5 ముఖ్యమైన పాయింట్లు సాధించి అగ్రస్థానానికి చేరుకుంది. బెంగాల్ ఒక్క పాయింట్‌తో సంతృప్తి చెందాల్సి వచ్చింది. వెటరన్ కెప్టెన్ మణిందర్ సింగ్ 4 పాయింట్లు మాత్రమే సాధించగలిగాడు. ఈ క్రమంలో అతను 4 సార్లు ఔటయ్యాడు.

## సార్వత్రిక ఎన్నికల తేదీలొచ్చాకే ఐపీఎల్ 2024 షెడ్యూల్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024కు సమయం ఆసన్నమవుతోంది. మార్చి 22 నుంచి ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభం అవుతుందని తెలుస్తోంది. అయితే ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్న నేపథ్యంలో బీసీసీఐ ఇంకా షెడ్యూల్ విడుదల చేయలేదు. సార్వత్రిక ఎన్నికల డేట్స్ వచ్చాకే.. ఐపీఎల్ 2024 షెడ్యూల్ విడుదల అవుతుందని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఇదే విషయాన్ని లీగ్ ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల తేదీలొచ్చిన తర్వాతనే ఐపీఎల్ 2024 షెడ్యూల్‌ను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ సీజన్ భారత్‌లోనే జరుగుతుందని పేర్కొన్నారు. లోనే ఐపీఎల్ లీగ్ జరిగేలా కేంద్ర ప్రభుత్వం, ఏజెన్సీలతో కలిసి పనిచేస్తాం. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ కోసం వేచి చూస్తున్నాం. ఎన్నికల తేదీలు వచ్చిన అనంతరం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతాం. ఎన్నికల సమయంలో ఏ తేదీలో ఏ మ్యాచ్ ఏ రాష్ట్రంలో జరగాలనే దానిపై కసరత్తు చేస్తాం. ఐపీఎల్ 2024 దాదాపుగా మార్చి చివర్లో ఆరంభమయ్యే అవకాశముంది. సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్‌లో ఉంటాయి కాబట్టి ప్రభుత్వం సాయంతో మ్యాచ్‌ల నిర్వహణ కోసం పనిచేస్తాం' అని అరుణ్ ధుమాల్ తెలిపారు. ఐపీఎల్ 17వ సీజన్ మార్చి 22 నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. మే 26న ఫైనల్ మ్యాచ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. వచ్చే సీజన్‌లో మొత్తం 74 మ్యాచ్‌లు జరగాల్సి ఉంటుంది. దీంతో రెండు దఫాలుగా ఈ సీజన్ జరిగే అవకాశాలు ఉన్నాయి. టీ20 ప్రపంచకప్ 2024



జూన్ 1 నుంచి ఆరంభం కానున్న విషయం తెలిసిందే. ప్లే ఆఫ్స్ చేరని జట్ల భారత ఆటగాళ్లను ముందుగానే అమెరికా పంపేలా బీసీసీఐ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com